దేశ సంస్కృతిని కాపాడాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

దేశ సంస్కృతీసంప్రదాయాలను కాపాడి ప్రపంచానికి విస్తరింపజేయాలని ఐజీ(పీఅండ్ఎల్) రమేశ్‌రెడ్డి అన్నారు.యూకేజీ చెందిన ప్రముఖ ఎస్ఎస్ అకాడమీ హైదరాబాదులోని రవీంద్రభారతిలో నిర్వహించిన భరతనాట్య ప్రదర్శనలో పట్టణానికి చెందిన ట్విన్ సిస్టర్స్ దండ అన్నికరెడ్డి, శ్రీకారెడ్డి ప్రదర్శన ఇచ్చి మైమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశాలలో విద్య నేర్చుకున్న స్వదేశంపై ఉన్న మమకారంతో ఇక్కడ ప్రదర్శన ఇవ్వడం హర్షనీయమన్నారు. ఐఏఎస్ అధికారి హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్ డైరెక్టర్ అలుగు వర్షిణి మాట్లాడుతూ యూకేలో వైద్య సేవలందిస్తున్న డాక్టర్లు దండ శ్రీనివాస్‌రెడ్డి సందితల పుత్రికలకు లలిత కళలు సంస్కృతి, సాంప్రదాయాలను నేర్పడం ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాట్యగురువు శ్రీకాంత్, సుబ్రహ్మణ్యం,బాల్‌రెడ్డి, వీరారెడ్డి, ఉపేందర్, విష్ణు, మధు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్ష పదవి చెల్లదు

నవతెలంగాణ -భువనగిరి

ఈ నెల 25న జిల్లా అధ్యక్షుడు అయినటువంటి తోంట సత్యనారాయణ సంఘ నియమాలకు విరుద్ధంగా వరంగల్ లోని వ్యవస్థాపక అధ్యక్షులను తప్పు త్రోవ పట్టించి తనకు తానే రాష్ట్ర అధ్యక్షులుగా ప్రకటించుకున్నారని ఇది పూర్తిగా సంఘ నియమాలుకు విరుద్ధమని ఈ ఎన్నిక చెల్లదని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంపెల్లి బిక్షపతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం నియమ నిబంధనలకు విరుద్ధంగా ప్రవేటించిందున అతనిపై సంఘ పరమైన చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. ప్రకటన విడుదల చేసిన వారిలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి వెంకన్న నల్గొండ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ యాదాద్రి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోయరాము ఉన్నారు.

ఎర్రజెండాను ముందుకు తీసుకపోవడం ద్వారానే సత్తయ్య ఆత్మకు శాంతి

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు



నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

ఎర్ర జెండా ఉద్యమాలను మరింత ముందుకు తీసుకపోవడం ద్వారానే చిట్టిపోలు సత్తయ్య ఆత్మకు శాంతి కలుగుతుందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. ఇటీవల అనారోగ్యంతో అకాలంగా మృతి చెందిన చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు చిట్టిపోలు సత్తయ్య సంతాప సభ సోమవారం మండలంలోని పుట్టపాక గ్రామంలో చేనేత కార్మిక సంఘం,సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా చెరుపల్లి సీతారాములు మాట్లాడారు. రాజకీయాలన్ని కలుషిత మయ్యాయన్నారు. ఎవరు ఏ పార్టీలో ఉంటారో ఎప్పుడు మారుతారో తెలియని రోజులు వచ్చాయన్నారు. అధికారం కోసం బూర్జువా పార్టీల నాయకులు మద్యం, ధన ప్రవాహాలకు ప్రజలను గురి చేస్తున్నారన్నారు.ఇట్లాంటి రోజుల్లో చివరివరకు ఎర్రజెండా,నేత కార్మికుల పక్షాన పోరాడిన సత్తయ్య నిజమైన ఆదర్శ కమునిస్టన్నారు.శత్రువుతో ఇబ్బందులు వచ్చినప్పుడు నికరంగా నిలబడిన వాడే నిజమైన కమ్యూనిస్టు అన్నారు.అది అందరికీ సాధ్యం కాదన్నారు.కేవలం చిట్టిపోలు సత్తయ్య లాంటి వ్యక్తులకే సాధ్యమన్నారు. చిట్టిపోలు సత్తయ్య ఎన్ని నిర్బంధాలు ఎదురైన తను ఎంచుకున్న ఎజెండా,ఎర్రజెండా కోసం చివరి వరకు నిలబడ్డారన్నారు.సత్తయ్య అకాల మృతి పార్టీ,చేనేత ఉద్యమానికి తీరని లోటన్నారు. సత్తయ్య కుటుంబానికి పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందన్నారు. కుటుంబ సభ్యులు సైతం పార్టీకి అండగా నిలవాలన్నారు.సత్తయ్య ఆశయ సాధన కోసం కార్యకర్తలు మరిన్ని ఉద్యమాలు నిర్వహించాలన్నారు. అంతకుముందు సత్తయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి,సీనియర్ నాయకులు దొంతగాని పెద్దులు,తుమ్మల నర్సిరెడ్డి,పుట్టపాక ఎంపీటీసీ సభ్యులు మర్రి వసంత,అయిత రాజు గాలయ్య,ఉప సర్పంచ్ వర్కాల చంద్రశేఖర్,గ్రామ శాఖ కార్యదర్శి పిట్ట రాములు,మండల కమిటీ సభ్యులు చింతకాయల నరసింహ,సింగిల్ విండో డైరెక్టర్ కేసిరెడ్డి యాదవ రెడ్డి,విద్యా కమిటీ చైర్మన్ గాలయ,డివైఎఫ్ఐ నాయకులు దొంతగోని అమరేందర్,నాయకులుకర్నాటి రామచంద్రం,పంకర్ల యాదయ్య,రావిరాల మల్లేశం,కొంగరి మారయ్య,కేశవరెడ్డి జయమ్మ,గాజుల అంజయ్య,చిట్టిపోలు నాగరాజు, కుటుంబ సభ్యులు చిట్టిపోలు సరస్వతి,శంకర్ పాల్గొన్నారు.

కొందరివాడు కాదు.. అందరివాడు

- మూసీ మురికి నీటి నుండి విముక్తి కల్పించిన ఘనత మంత్రిదే
- మంత్లీ మామూళ్లు లేవు.... రౌడీ బెదిరింపులు లేవు...వ్యాపారులు

నవతెలంగాణ-సూర్యాపేట



రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్లజగదీశ్‌రెడ్డి పాలనే సూర్యాపేట నియోజకవర్గ ప్రజలకు శ్రీరామరక్ష అని కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ నాయకులు, వ్యాపారవేత్త బొమ్మిడి లక్ష్మీనారాయణ కొనియాడారు.సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో వ్యాపారులతో కలిసి మర్యాదపూర్వకంగా మంత్రి కలిసిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.గతంలో విషం అని తెలిసినా మూసీ మురికినీటిని తాగిన సూర్యాపేట వాసులకు మిషన్ భగీరథ ద్వారా ఆ పీడ నుండి విముక్తి కల్పించిన ఘనత మంత్రిదేనన్నారు.గత పాలకుల హయాంలో రౌడీల బెదిరింపులు.. మామూళ్ల కోసం దౌర్జన్యాలతో అనుక్షణం బిక్కుబిక్కుమంటూ గడిపిన వ్యాపారవర్గాలకు రౌడీల వేధింపుల నుండి విముక్తి కల్పించింది కూడా మంత్రిదేనని తెలిపారు.శాంతిభద్రతల విషయంలో రాజీలేని ఆయన పాలనలో సూర్యాపేట ప్రాముఖ్య వ్యాపారకేంద్రంగా విరాజిల్లుతున్నదన్నారు.కొంతమంది స్వార్థం కోసం మచ్చలేని మంత్రిపై చేస్తున్న ఆరోపణలు నవ్వు తెప్పిస్తున్నాయని తెలిపారు.ఆయన వేసిన రహదారులు, మెడికల్ కళాశాల, ట్యాంక్‌బండ్, సమీకృత మార్కెట్, ఎస్పీ, కలెక్టర్ కార్యాలయాలు ఏ ఒక్క సామాజిక వర్గానికో పరిమితం కాకుండా అందరికీ ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. కొంతమంది అజ్ఞానులు మంత్రిని కొందరివాడుగా చిత్రీకరించడానికి యత్నిస్తున్నారని తెలిపారు.దీనిని వ్యాపారవర్గాలు మొత్తం ఖండిస్తున్నామని తెలిపారు.రాబోయేరోజుల్లో వ్యాపారవర్గాలు మంత్రికి మద్దతుగా నిలబడి ఆయన హ్యాట్రిక్ విజయంలో పాలుపంచుకుంటామని తెలిపారు.

అన్ని రంగాల్లోనూ తెలంగాణ అభివృద్ధి

- శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నవతెలంగాణ -చిట్యాల



తొమ్మిదిన్నరేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం గొప్పగా అభివృద్ధి చెందిందని. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన దక్షతతో అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో అంగన్ వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం వెంబాయి గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, 3లక్షలతో నిర్మించనున్న బస్ షెల్టర్ నిర్మాణ పనులకు , ఎలికట్టె గ్రామంలో15లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు, నేరేడ ఆవాస గ్రామమైన గాడిరెడ్డిపల్లిలో రూ.10 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజస్థాన్ రాష్ట్రంలో జరిగిన అల్ ఇండియా స్పీకర్లు చైర్మెన్ల సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించానని మిగతా రాష్ట్రాల వారు చాలా ఆశ్చర్యానికి గురైనారని తెలిపారు.ఇన్ని సంక్షేమ పథకాలు, ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలను ఎలా అమలు చేయగలుగుతున్నారని వారు అడిగారని చెప్పారు.44 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి , ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమ వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ, ఎంపీపీ కొలను సునిత వెంకటేష్ గౌడ్,ఎంపిటిసిలు, సర్పంచ్ లు ,స్థానిక నేతలు, తదితరులు పాల్గొన్నారు.

72 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు గ్రామంలో రూ.72 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో అనేక వందల కోట్ల రూపాయలతో సంక్షేమ అభివృద్ధి పనులు సాగుతున్నాయని చెప్పారు. జెడ్పీచైర్మెన్ మాట్లాడుతూ గతంలో చేయని ప్రభుత్వాల కంటే అధికంగా అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ, ప్రభుత్వం చేస్తున్నదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్మండల అధ్యక్షులు నిరంజన్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు..				
నియోజకవర్గం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం ఓటర్లు
తుంగతుర్తి	1,21,058	1,19,039	7	2,40,104
సూర్యాపేట	1,11,657	1,14,910	4	2,26,571
కోదాడ	1,13,333	1,17,062	11	2,30,406
హుజూర్‌నగర్	1,16,598	1,20,720	7	2,37,325
ఆలేరు	1,11,336	1,09,294	8	2,20,638
భువనగిరి	1,03,741	1,03,092	0	2,06,833
నకిరేకల్	1,18,990	1,18,819	4	2,37,813
నల్లగొండ	1,12,994	1,17,097	53	2,30,144
మిర్యాలగూడ	1,08,047	1,10,629	20	2,18,696
నాగార్జునసాగర్	1,10,571	1,12,839	21	2,23,431
దేవరకొండ	1,17,163	1,14,037	5	2,31,215

6 నియోజకవర్గాల్లో మహిళలదే పైచేయి..

58వేలకు పైగా పెరిగిన కొత్త ఓటర్లు..

ఏ పార్టీకి కలిసిరానుందోనన్న టెన్షన్..

ఉమ్మడి జిల్లాలో ...

27 లక్షల పైచిలుకు ఓటర్లు

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి:

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో 27,46,402 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో మహిళా ఓటర్లు 13,78,452 మంది కాగా, పురుష ఓటర్లు 13,67,795 మంది కాగా, 155 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. అయితే నల్లగొండ నియోజకవర్గంలో అత్యధికంగా 53 మంది ట్రాన్స్‌జెండర్లు ఉండగా, అత్యల్పంగా భువనగిరి నియోజకవర్గంలో సున్నా ఉండడం గమనార్హం. ఈ సంవత్సరం జనవరిలో విడుదల చేసిన తుది ఓటరు జాబితాతో పోల్చితే.. ఏకంగా 58,584 ఓట్లు పెరిగాయి. ఇదిలావుంటే.. తుంగతుర్తి నియోజకవర్గంలో అత్యధికంగా 2,40,104 ఓటర్లు ఉండగా, భువనగిరి నియోజకవర్గంలో అత్యల్పంగా 2,06,833 ఓటర్లు ఉన్నారు.

ఆ నియోజకవర్గాల్లో మహిళలదే పైచేయి..

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 12 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో 6 నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లదే పైచేయిగా మారింది. దీంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా ఓటర్లు కీలకంగా మారనున్నారు. ఉమ్మడి జిల్లాలోని నాగార్జునసాగర్, మిర్యాలగూడ, నల్లగొండ, హుజూర్‌నగర్, కోదాడ, సూర్యాపేట నియోజకవర్గాల్లో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లే అధికం. సూర్యాపేట నియోజకవర్గంలో పురుష ఓటర్లు 1,11,657 ఉంటే, మహిళా ఓటర్లు 1,14,910 ఉన్నారు. కోదాడ నియోజకవర్గంలో 1,13,333 మంది పురుషులు కాగా, 1,17,062 మహిళా ఓటర్లు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 1,16,598 మంది పురుష ఓటర్లు ఉంటే, మహిళలు 1,20,720 మంది ఉన్నారు. నల్లగొండ నియోజకవర్గంలో పురుష ఓటర్లు 1,12,994కాగా, 1,17,097 మహిళా ఓటర్లు. మిర్యాలగూడ నియోజకవర్గంలో 1,08,047 మంది పురుష ఓటర్లు కాగా, మహిళా ఓటర్లు 1,10,629 మంది ఉన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో 1,10,571 మంది పురుష ఓటర్లు ఉండగా, 1,12,839 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. మొత్తం మీద ఉమ్మడి జిల్లాలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు 10,657 మంది ఆధిక్యంలో ఉన్నారు.

> ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఓటర్ల సంఖ్య భారీగానే పెరిగింది. ఆయా నియోజకవర్గాల్లో మహిళలు, యువత ఓట్లు పెరగడం గమనార్హం. అసెంబ్లీ ఎన్నికల సీజన్ ముంచుకొస్తుండడంతో కొంతమంది నేతలు సైతం పని గట్టుకుని ఓటింగ్ నమోదు ప్రక్రియను దగ్గరుండి చేయిస్తుండడం కొసమెరుపు. అయితే ఉమ్మడి జిల్లాలో పెరిగిన ఓటింగ్ ఏ పార్టీకి అనుకూలంగా మారుతుందో.. ఏ పార్టీకి ఎఫెక్ట్ పడనుందోనన్న చర్చ జరుగుతోంది. అయితే ఈసారి ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు అధికంగా ఉండడం గమనార్హం. పెరిగిన ఓటర్లను ఏ పార్టీ తమవైపునకు తిప్పుకుంటుందోనన్న చర్చ రాజకీయవర్గాల్లో సాగుతోంది.
> ఉమ్మడి జిల్లాలో ఇదీ పరిస్థితి..

పెరిగిన ఓట్లతో ఎవ్వరికీ లాభం..

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల పరిధిలో 58,584 పైచిలుకు ఓట్లు పెరిగాయి. వాస్తవానికి ఈ ఏడాది జనవరిలో విడుదల చేసిన తుది ఓటరు జాబితా ప్రకారం మొత్తం ఓటర్లు 26,87,818 ఉండగా, ఇందులో పురుష ఓటర్లు 13,38,169 ఉంటే, మహిళా ఓటర్లు 1349568 మందిగా ఉన్నారు. ఈ లెక్కన పురుష ఓటర్లు 29,626 మంది పెరిగితే.. మహిళా ఓటర్లు 28,884 మంది పెరిగారు. ఇక ట్రాన్స్‌జెండర్ల విషయానికొస్తే.. వీరు 81 నుంచి 155కు పెరిగారు. మొత్తంగా 58,584 మంది ఓటర్లు పెరగగా, ఈ ప్రభావం ఎవరిపై పడనుందనే చర్చ జరుగుతోంది. ఎందుకంటే.. ఈ పెరిగిన ఓట్లలో యువతదే సింహాభాగం. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాల కల్పన విషయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారు ఎటువైపు మొగ్గు చూపుతారనే చర్చ లేకపోలేదు. ప్రతిపక్షాలు పెరిగిన యూత్, మహిళ ఓటర్లను తమవైపునకు తిప్పుకోవడంలో సఫలం అవుతారా..? లేదా..? అన్న చర్చ లేకపోలేదు.

మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థిని నేనే

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ



తెలంగాణలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగేది నేనేనని,అందులో ఎలాంటి అనుమానం లేదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మర్రిగూడ మండలం దామెరభీమనపల్లి, వట్టిపల్లి, మర్రిగూడ, రాజపేటతండా గ్రామాలలో, ప్రజా చైతన్య యాత్ర అనంతరం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ మునుగోడు ఉపఎన్నికల్లో తనకు బీఫామ్ ఇవ్వకుండా పాల్వాయి స్రవంతికి పార్టీ బీఫామ్ ఇచ్చిందన్నారు.అప్పుడే పార్టీ అధిష్టానం రానున్న సాధారణ ఎన్నికల్లో మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి నేనేనని నిర్ణయం తీసుకుందన్నారు. దానికి అనుగుణంగానే నేను మునుగోడు ప్రజలు బీఆర్ఎస్, బీజేపీ మాయమాటలు నమ్మి మరోసారి మోసపోకుండా ప్రజలను చైతన్య పరచడానికి ప్రజా చైతన్యయాత్రను ప్రారంభించి తన ప్రణాళికను సిద్ధం చేసుకున్నానని పేర్కొన్నారు.కాంగ్రెస్ అధికారం లోకొస్తే మల్లన్నసాగర్,కాళేశ్వరం ప్రాజెక్టుల భూనిర్వాసితులకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ విధమైన ఆర్ఎన్ఆర్ ప్యాకేజీ ప్రకటించిందో అదే మాదిరిగా శివన్నగూడ రిజర్వాయర్ భూనిర్వాసితులకు అందజేస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలో కొస్తే ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ, భార్యాభర్తలకు 4000 రూపాయల పింఛన్,ప్రతి సంవత్సరం రైతుబంధు కింద ఎకరాకు రూ.15 వేలు, ఇండ్లు కట్టుకోవడానికి రూ.6 లక్షల సాయం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దం నర్సింహగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క తిరుపతయ్య,ఉపాధ్యక్షులు వెన్నమనేని సుధాకర్ రావు, ప్రధాన కార్యదర్శి సిద్దాపురం జంగయ్య, బ్లాక్ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు జైపాల్‌రెడ్డి, సిర్పంగి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బేత వెంకటేష్‌యాదవ్, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

నెరవేరని మన ఊరు -మన బడి లక్ష్యం..!

- మండలం లో 15 పాఠశాల ల్లో పడకేసిన పనులు.
- పర్యవేక్షణ లోపంతో నత్తనడకన నిర్మాణాలు
- తెప్పలమడుగు లో ప్రారంభం కానీ పాఠశాల నిర్మాణం పనులు



నవతెలంగాణ-పెద్దవూర

అధికారులు అలసత్వం, కొంతమంది కాంట్రాక్టర్ల కక్కుర్తి నిర్లక్ష్యం ప్రభుత్వ వైఖరికి అద్దం పడుతుంది మండలం లో మనఊరు మనబడి. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపొందించాలని, విద్యా ప్రమాణాలు కూడా అదే రీతిలో పెంచాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మన ఊరు-మన బడి పథకం అమలులో తీవ్ర జాప్యం జరుగుతోంది. అయినప్పటికీ మండలం లో మన ఊరు-మన బడి కార్యక్రమం కింద చేపట్టిన పాఠశాలల పనులు అసంపూర్తిగా ఉన్నాయి. ఈ విద్యా సంవత్సరం నుంచే విద్యార్థులకు ఇబ్బందులు తప్పని పరిస్థితి నెలకొంది. తొలివిడతగా గత యేడాది మార్చి నెలలో కార్యక్రమాన్ని ప్రారంభించగా పనులు నత్తనడకన సాగుతున్నాయి. కొన్ని పాఠశాలల్లో పనులు ప్రారంభం కాగా, మరికొన్నింటిని పనులు పునాది దశలోనే ఉన్నాయి. ఈ పనులను స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ, రూ. 30 లక్షలు పైబడిన పనులను టెండర్ల ద్వారా కాంట్రాక్టర్లు చేపడుతున్నారు. పనుల పురోగతిపై ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ఉరుకులు, పరుగులు పెట్టిస్తున్నారు. అయినా క్షేత్రస్థాయి అధికారుల నిర్లక్ష్యమో, కాంట్రాక్టర్ల అలసత్వమో కానీఇంతవరకు తెప్పలమడుగు పాఠశాల నిర్మాణం పనులు మొదలు కాలేదు.ఈ విద్యా సంవత్సరం ఇంత వరకు పనులలో పురోగతి కనిపించడం లేదు.

- రూ. 6. కోట్లు 50, లక్షలు నిధుల కేటాయింపు..

నాగార్జున సాగర్ మున్సిపాలిటీలో హిల్ కాలనీ ప్రాథమిక పాఠశాలకు 43,60507, పైలాన్ ప్రాథమికపాఠశాలకు 36,27206,పైలాన్ ఎస్ వీ ఏ ఆర్ మోడల్ స్కూల్ 82,14919, పైలాన్‌గాంధీ బజార్ ప్రాదమికొన్నత పాఠశాల20,38069, పెద్దవూర మండలం లో బసిరెడ్డి పల్లి ప్రాథమిక పాఠశాలకు 81,18087, చిన్నగూడెం 8,87315, గర్నెకుంట 20,68446 కొత్తగూడెం15,43652,తెప్పల మడుగు 28,96284, వెల్మగూడెం 9,64754, చలకుర్తి 10,05256, మల్యావాని కుంట తండ 11,32533, పాల్తీ తండ 24,14030, పర్వేదుల 37,05133, పూల్యతండ



9,38492,పులిచర్ల ప్రాథమిక పాఠశాల27, 45317,పులిచర్ల జెడ్ పి హెచ్ ఎస్ 39,35760,రామన్నగూడం 10,85825, ఈదుల గూడెం 20,68496, పెద్దవూర ప్రాథమిక పాఠశాల 27,87244, పోతునూరు ప్రధమి కోన్నత పాఠశాల 14,19375, జెడ్ పి హెచ్ ఎస్ పెద్దవూర 66,23831,మొత్తం 24 పాఠశాలలకు 6.50 కోట్ల నిధులు ప్రభుత్వం మంజూరు చేసింది.అందులో మల్లవాని కుంట తండ, రామన్నగూడెం పాఠశాలలు విద్యార్థులు రాక మూత పడ్డాయి.ఇంత అర్భాటంగా ప్రారంభించిన పాఠశాల పనులు నత్తకే నడకలు నేర్పుతున్న చందంగా నడుస్తున్నాయి. మొదటి విడతలో పనులు చేసిన వాటికి సరిపోకుండా నిధులు మంజూరు కావడం తో పనులు ఆగిపోయాయి.

- కనుమరగైన పర్యవేక్షణ

మండలం వ్యాప్తంగా మన ఊరు మన ఇప్పటివరకు కొత్తగూడెం, చిన్నగూడెం పోతునూరు కుంకుడు చెట్టు తండా పాఠశాల పనులు పూర్తయ్యాయి.బట్టుగూడెం పాఠశాల నిర్మాణం పనులు వేగవంతం అయ్యాయి.అందులో రెండు బడులు మూత పడగా ఇంకా 14 బడుల్లో పనులు నడుస్తున్నాయి. నిధులు లేక పనులు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంలా ఆగిపోయాయి. పలు ప్రభుత్వ విభాగాలకు చెందిన ఇంజనీరింగ్ అధికారులు, విద్యాశాఖధికారులు పర్యవేక్షణ చేయడం లేదని ఆరోపణలు వస్తున్నాయి.

30 లక్షల లోపు 14పాఠశాలల్లో పనులు

ఎంపికైన పాఠశాలల్లో రూ. 30 లక్షల్లోపు పనులు గల 14 పాఠశాలల్లో పనులు ప్రారంభమయ్యాయి. మన ఊరు – మన బడి కార్యక్రమం కింద రూ. 30 లక్షలకు పైగా నిధులతో పనులను చేపట్టాల్సిన పాఠశాలలను అధికారులు ప్రత్యేకం చేశారు. టెండర్ల ప్రక్రియను నిర్వహించి కాంట్రాక్టర్లకు సంబంధిత పనులను అప్పగించారు.అయితే నిధులు ఆగి పోవడం, చేసిన పనులకు కూడ నిధులు రాక పోవడం తో కాంట్రాక్టర్లు చేతులేత్తేశారు. దీంతో పనులు ఆగిపోయాయి.ప్రభుత్వం అన్నీ కోట్లు కేటాయించాము, ఇన్ని కోట్లు కేటాయించామని గొప్పలు చెపుతుండే తప్పు కేటాసియించిన నిధులు మంజూరు చేయక పోవడం కనీసం చేసిన పనులకైనా సరిపోను నిధులు కేటాసియించక పోవడం తో నిర్మాణాలు ఎక్కడి కక్కడే ఆగి పోయాయి. 2025 విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి మన ఊరు-మన బడి కార్యక్రమం కింద చేపట్టిన పనులు పూర్తిచేయాలన్న లక్ష్యం నెరవేరడంపై అనుమానాలు నెలకొంటున్నాయి. ఇప్పటికైనా అధికారులు పనులు వేగవంతం చేయాలని పలువురు కోరుతున్నారు.

పభుత్వ లక్ష్యం మేరకు పూర్తి చేస్తాం

మండల విద్యాశాఖాది కారి.. లావూరి బాలు నాయక్. (పెద్దవూర-ఎంఈఓ)

మండలం మన ఊరు మన బడి కార్యక్రమం కింద 24 పాఠశాలలను ఎంపిక చేశాము. వీటికి సంబంధించి నిధులు మంజూరు అయ్యాయి. ఇప్పటివరకు 06 పాఠశాలల్లో పనులు పూర్తిఅయ్యాయి. రంగులు వేసేది మాత్రమే వుంది. పాఠశాల పనులను వేగవంతం చేయడానికి ఎప్పటికప్పుడు అవసరమైన సమీక్షలు, సమావేశాలు, పర్యవేక్షణ చేస్తున్నాము. ప్రభుత్వ లక్ష్యం మేరకు పనులు పూర్తి చేయడంపై దృష్టి సారించాం.

బస్సులను పునరుద్ధరించాలని వినతి

నవతెలంగాణ- చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం మల్కాపురం గ్రామంలో నుంచి ఆర్టీసీ బస్సులను పునర్దించాలని మా గ్రామంలో బస్సులు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్న దృశ్యాన్ని నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్ సోమవారం నల్గొండ డిపో మేనేజర్ ,రీజినల్ మేనేజర్ గారికి వినతి పత్రం అందజేశారు వినతి పత్రం అందజేసిన వారిలో సురేష్, మహేష్,మహమ్మద్ ఇస్మాయిల్, లింగస్వామి,సాయి తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్

నవతెలంగాణ- నల్గొండ



ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్‌లు హేమంత్ కేశవ్ పాటిల్,జె.శ్రీనివాస్ లతో కలిసి ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ప్రజల నుండి అందిన ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ ఎండార్స్ చేస్తూ సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకునేందుకు ఆదేశించారు. ఫిర్యాదులు పెండింగ్ లో ఉండ కుండా ఎప్పటికప్పుడే పరిష్కరించాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు.ప్రజా వాణి లో ఎక్కువ గా రెవెన్యూ,పంచాయతీ రాజ్,వైద్య ఆరోగ్య శాఖ,ఎస్.సి.కార్పొరేషన్,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు హాజరయ్యారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

హాలియా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పాలెంలో పల్‌రెడ్డి ఫౌండేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పల్‌రెడ్డి నరసింహారెడ్డి పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం నాల్గో తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులకు, వచ్చే విద్యా సంవత్సరంలో గురుకుల పాఠశాలలో ఐదో తరగతిలో ప్రవేశ పరీక్షకు సంబంధించిన స్టడీ మెటీరియల్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మద్దెల ప్రసాద్, ఉపాధ్యాయులు,వాలంటీర్ పాల్గొన్నారు.

మకట్‌లాల్‌కు డాక్టరేట్



నవతెలంగాణ-దేవరకొండ

స్థానిక ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల దేవరకొండలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ వి.మకట్‌లాల్‌కు హర్యానా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది.'రాజకీయ సమీకరణ, క్రియాశీలతపై సోషల్ మీడియా ప్రభావం' అనే అంశంపై నీలం యూనివర్సిటీ కైతాల్ జిల్లా హర్యానా నుండి పీహెచ్‌డీ పట్టా పొందారు.ఈయన గ్రామం సుద్దబావితండా మండలం నేరేడుగొమ్ము, జిల్లా నల్లగొండ నివాసి.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్.రామరాజు,అధ్యాపక, అధ్యాపకేతర బృందంతో పాటు, విద్యార్థిని,విద్యార్థులు అభినందించారు.

మాజీ సర్పంచ్ మృతి



నవతెలంగాణ-మిర్యాలగూడ

మండలంలోని ఐలాపురం మాజీ సర్పంచ్ శ్రీ రామ్‌నాయక్ (95) సోమవారం వృద్ధాప్యంలో అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే భాస్కరరావు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ నల్లమోతు సిద్దార్థ మృతదేహంపై పూలమాలలేసి నివాళు లర్పించారు.కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి సంతాపం ప్రకటించారు.సర్పంచ్‌గా ఐలాపురం గ్రామానికి ఎంతో సేవలు అదించారని, గ్రామ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రవినాయక్, బీఆర్‌ఎస్ నాయకులు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, సైదులుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎస్‌ఎఫ్‌ఐ నల్గొండ జిల్లా మహాసభలు సెప్టెంబర్ 2, 3, 4వ తేదీల్లో సాగర్ నియోజకవర్గం హాలియాలో నిర్వహిస్తున్నామని ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ తెలిపారు.ఈ మహాసభలు విజయవంతం కోసం మిర్యాలగూడ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్‌ఎఫ్‌ఐ మహాసభల జిల్లా కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికారంలో వచ్చి తొమ్మిదిన్నరేండ్లు గడుస్తున్నా ఇప్పటివరకు విద్యారంగానికి ముందంజలో అడుగు వేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందన్నారు. జిల్లాలో ఉన్న అనేక సమస్యలు విద్యాధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి అనేకసార్లు విన్నవించిన ఫలితం మాత్రం శూన్యంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదానాయక్, టౌన్ అధ్యక్ష కార్యదర్శులు వదూద్, జగన్, దామరచర్ల వేములపల్లి మండల కార్యదర్శి వీరన్న, సంపత్, సమద్,మనోహర్, తరుణ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని వినతి

నవతెలంగాణ-నిడమనూరు

మండలంలోని సూరేపల్లి గ్రామంలో 201 సర్వేనెంబర్‌లో గల ప్రభుత్వ భూమిని పేదలకు ఇళ్లస్థలాల కోసం పంపిణీ చేయాలని గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు కందుకూరి కోటేష్, కొండేటి శ్రీను సోమవారం తహసీల్దార్ కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గత 2000 సంవత్సరంలో సుమారు నాలుగున్నర ఎకరాల భూమి పేదల ఇళ్ల స్థలాల కోసం కొనుగోలు చేసిందన్నారు.ఆ భూమిని సుమారు 80 ప్లాట్లుగా విభజించి పేదలకు పట్టాలు పంపిణీ చేసిందని తెలిపారు.నేటికీ లబ్దిదారులకు హద్దులు చూపించలేదని, పేదలు ఇళ్లు కట్టుకోవడానికి స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.పట్టాదారులందరికీ హద్దులు నిర్ణయించి, పట్టాలు పంపిణీ చేయకుంటే తహసీల్దార్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.



రెండో విడత గొర్రెలను పంపిణీ చేయాలని వినతి



నవతెలంగాణ-మాడుగులపల్లి

మండలకేంద్రంలో సోమవారం యాదవసంఘం ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుండి 200మంది యాదవులు రెండో విడత గొర్రెల పంపిణీ త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ మండలకేంద్రం నుండి ర్యాలీతో వచ్చి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఊరుబండి శ్రీను మాట్లాడుతూ రెండో విడత పంపిణీ కోసం కలెక్టర్ ఖాతాకు ఒక్కో లబ్దిదారుడు రూ.43750 చొప్పున చెల్లించి చాలా రోజులవుతున్నప్పటికీ ప్రభుత్వం ఇంతవరకు గొర్రెల పంపిణీ చేయకపోవడం దురదృష్టకరమన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి రెండోవిడత గొర్రెల పంపిణీ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

నక్కచంద్రయ్య కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మాడుగులపల్లి



మండలంలోని చిరుమర్తి గ్రామానికి చెందిన నక్కచంద్రయ్య ఐదు రోజుల కింద అనారోగ్య కారణాలతో చనిపోవడంతో విషయం తెలుసుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కరరావు కుమారుడు సిద్ధార్థ వారి కుటుంబాన్ని పరామర్శించారు.కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలఅధ్యక్షులు పాలుట్ల బాబయ్య, జిల్లా కో ఆప్షన్ సభ్యులు మోషన్‌అలీ,బీఆర్‌ఎస్ నాయకులు వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

గ్రామశాఖ అధ్యక్షులుగా బుర్ర పరమేశ్‌యాదవ్



నవతెలంగాణ-చండూరు

కాంగ్రెస్ ఏసీసీసీ సభ్యురాలు పాల్వాయి స్రవంతి, అధికార ప్రతినిధి పున్న కైలాస్ నేత పిలుపుమేరకు చండూరు మండలం తస్కనిగూడం గ్రామంలో గ్రామ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించి గ్రామశాఖ కమిటీని ఎన్ను కున్నారు. మండలంలోని తాస్కాని గూడెం గ్రామానికి చెందిన, గ్రామశాఖ అధ్యక్షులు గా బుర్ర పర్మేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి పాన్నాల గోపాల్ యాదవ్,ఉప అధ్యక్షులుగా కొండ బిక్షం గౌడ్ వారిని ,యూత్ కమిటి ఎన్నికయ్యారు. గ్రామయూత్ అధ్యక్షులుగా అబ్బనబోయిన స్వామి యాదవ్ ఉపాధ్యక్షులు కొండ నరేందర్, బుర్ర గణేష్, సహయ కర్యదర్శులుగా వంగూరి శివ , నకరకంటి. వేణు, కోశాధికారి మద్ది యాదయ్య , మైనార్టీ గ్రామశాఖ అధ్యక్షులు షేక్ హుస్సేన్, ఉపాధ్యక్షులు హుసేన్, లతీఫ్, ప్రధాన కార్యదర్శి , అన్వర్, కోశాధికారి జిలానీ ఇట్టి కార్యక్రమంలో గొన అశోక్‌రావు, ఆవుల వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ 44వ జిల్లా మహాసభలు విజయవంతం చేయండి



నవతెలంగాణ-నల్లగొండడెస్క్

నల్లగొండ జిల్లా మహాసభలు సెప్టెంబర్ 2 3 4వ తేదీల్లో సాగర్ నియోజకవర్గం హాలియాలో నిర్వహించడం జరుగుతుందని ఎస్‌ఎఫ్‌ఐ 44వ జిల్లా మహాసభలు విజయవంతం చేయలని ఎస్‌ఎఫ్‌ఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ పిలుపునిచ్చారు. సోమవారం హాలియా పట్టణంలో ఆయన నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.రాష్ట్రంలో బీఆర్‌ఎస్ అధికారంలో వచ్చి తొమ్మిదిన్నర ఏండ్లవుతున్నా ఇప్పటివరకు విద్యారంగానికి ముందంజలో అడుగు వేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందన్నారు. జిల్లాలో ఉన్న అనేక సమస్యలను విద్యాధికారులు, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు.జిల్లాలో ఆర్భాటంగా మొదలుపెట్టిన ఆదర్శ పాఠశాలలో సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతుందన్నారు సంక్షేమ హాస్టల్లో గురుకులాలు కస్తూర్బా గాంధీ పాఠశాలలో పక్కా భవనం నిర్మించడంలో ప్రభుత్వం ఆలస్యం వహించింది అన్నారు ఈ మహాసభలో గత మహాసభల నుంచి జిల్లాలో విద్యార్థి ఉద్యమ అంచనాను పరిశీలించి ఈ జిల్లాలో ఉన్న సమస్యలపై భవిష్యత్తు ఉద్యమాలకు కార్యచరణ రూపొందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ లక్ష్మణ్ నాయక్ గిరిజన సంఘం నల్గొండ జిల్లా కార్యదర్శి కొర్ర శంకర్ నాయక్. ఐద్వ జిల్లా అధ్యక్షులు వరలక్ష్మి గారు మరియు జిల్లా నాయకులు కారంపూడి దినమ్మ గారు నల్లబెల్లి జగదీష్ కోరే రమేష్. అనుముల మండల అధ్యక్ష కార్యదర్శులు దోనపాడు నవీన్ ఆలేటి చందు, తిరుమలగిరి మండల అధ్యక్ష కార్యదర్శులు గోపీచంద్ రమావత్రంగా పెద్దవూర మండల అధ్యక్ష కార్యదర్శులు సురేష్ సాయికుమార్ కంపాటి. నిడమనూరు మండల అధ్యక్షుడు నగేష్ అనిల్ పాల్గొన్నారు.

విద్యుత్ అమరవీరుల పోరాటస్ఫూర్తితో ఉద్యమించాలి

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-నల్గొండ డెస్క్

ప్రపంచ బ్యాంకు కనుసన్నుల్లో విద్యుత్ సంస్కరణ అమలు చేస్తూ ప్రజలపై మోపిన మోయలేని విద్యుత్ చార్జీలు తగ్గించాలని, జరిగిన పోరాటంలో అసువులు బాసిన అమరవీరులు రామకృష్ణ, విష్ణువర్ధన్ బాలస్వామిల స్ఫూర్తితో నేడు కేంద్ర ప్రభుత్వం తెస్తున్న విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం, చిన్నపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. స్థానిక దొడ్డి కొమరయ్య భవన్లో అమరవీరుల సంస్మరణ సందర్భంగా సోమవారం వారి చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు చంద్రబాబు ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు షరతులకు తలగ్గి రాష్ట్ర ప్రజల పైన ఎనలేని విద్యుత్ ఛార్జీలు పెంచితే వాటికి వ్యతిరేకంగా జరిగిన వీరోచిత పోరాటంలో అమరులైన రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి త్యాగం వృథా కాలేదని అప్పటినుండి ఇప్పటివరకు ఏ ప్రభుత్వం చార్జీలు పెంచే ధైర్యం చేయలేదని అన్నారు. బిజెపి నాయకత్వంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల చట్టం పేరుతో రైతాంగానికి ప్రజలకు ఇస్తున్న సబ్సిడీనీ ఎత్తివేసి విద్యుత్ రంగాన్ని ప్రైవేటుకరించాలని చూస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళీధర్, ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్,ఖమ్మంపాటి శంకర్, సీపీఐ(ఎం) నాయకులు పోలే సత్యనారాయణ, అద్దంకి నరసింహ, ఎస్. సైదాచారి,కే. సైదా నాయక్ ,కే. రమేష్ ,ఆర్. లక్ష్మణ్,బి. వెంకటేష్, వెంకన్న,ఎం. రవీందర్, కిరణ్, సోమయ్య చారి, ప్రభు, శివ, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వం ప్రకటించిన మోటారు సైకిళ్లను వెంటనే ఇవ్వాలి

- పెండింగ్ క్లెయిమ్స్‌ను వెంటనే పరిష్కారం చేయాలి
- చినపాక లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-నల్గొండడెస్క్

రాష్ట్ర ప్రభుత్వం 2022లో భవన నిర్మాణ కార్మికులకు అసెంబ్లీలో ప్రకటించిన లక్ష మోటార్ సైకిళ్లను వెంటనే ఇవ్వాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నల్లగొండ జిల్లా లేబర్ అధికారి కార్యాలయం ఎదుట కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా అసిస్టెంట్ లేబర్ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక శాఖ మంత్రి మే డే సందర్భంగా భవన నిర్మాణ కార్మికులకు లక్ష మోటారు సైకిళ్ల ఇస్తామని ప్రకటించి నేటికీ సంవత్సరం కావస్తున్న ఒక్క మోటార్ సైకిల్ కూడా ఇవ్వకపోవడం కార్మికుల పట్ల వారి కపట ప్రేమకు, చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. సెప్టెంబర్ నెల 5వ తేదీన హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కేశవులు, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ, యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల జ్యోతి, కాశమ్మ నాయకులు దయానంద్, సాగర్ల, మల్లయ్య, నీరుడు వీరయ్య, గాదే యాదయ్య, కాసర్ల సరిత, బరిగల నరసింహ, కాసర్ల వెంకన్న, నారబోయిన, సత్యనారాయణ, గిరి శాంతి కుమార్, వెంకన్న, సత్తయ్య, నరసింహ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



నవతెలంగాణ-నకిరేకల్

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిన్నటి వరకు ఒకే గూటి పక్షులుగా ఉండి ఏ ఒక్కరోజు విమర్శలు చేసుకొని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం బీఆర్‌ఎస్ టికెట్ ప్రకటించగానే ఇద్దరు కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసి పొలిటికల్ మైండ్ గేమ్ ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఇద్దరు ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తూ ఏ సంక్షేమ పథకమైన బిఆర్‌ఎస్ కార్యకర్తలదే నన్నట్లు పాలన చేసి సామాన్యులకు ఎలాంటి లబ్ధి చేకూరకుండా రజాకార్లపాలనను తలపించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత, మాజీ ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ పార్టీతో ఏం సంబంధం ఉందని ప్రశ్నించారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కసితో పనిచేసి చిరుమర్తిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటేపార్టీని వెర్రి వెంగళప్ప చేసి బీఆర్‌ఎస్ లో చేరారని ఆవేదన వ్యక్తం చేశారు. నాటినుండి నేటి వరకు కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నాయకత్వంలో పార్టీని పటిష్టం చేసినట్లు చెప్పారు.కాంగ్రెస్ పార్టీలో స్థానికంగా ఉండి ఆర్థిక స్తోమత కలిగి నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజాబలంతో గెలిచే సత్తా ఉన్న నాయకులు పార్టీలోను ఉన్నారని పేర్కొన్నారు. వీరి అవసరం కాంగ్రెస్ పార్టీకి లేదని, మళ్లీ మోసపోయి మరో ఐదేళ్లు రోడ్డున పడే ఓపిక కార్యకర్తలకు లేదన్నారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఇచ్చే బీఫామ్ తో కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో నకిరేకల్ నియోజకవర్గ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి , మాజీ సర్పంచ్ సాయి రెడ్డి, నాయకులు షేక్ జానీ పాషా , పోతుల యాదగిరి, యం.డి రియాజ్ ఖాన్ , యం.డి యూసుఫ్ , అబ్దుల్ మజీద్ , చెనగోని రాజశేఖర్ గౌడ్ , వంటెపాక ప్రసాద్ , వంటెపాక సతీష్ , వంటెపాక నక్షత్ , నర్సింగ్ మహేష్ గౌడ్ , చెరుపల్లి సైదులు , పట్టేటి వెంకటేష్ , మధు , సాయి , జానీ , మహ్మద్ జావీద్ పాషా , ప్రభు కుమార్ , ముత్యాలు , పందిరి సతీష్ పాల్గొన్నారు.

దేవరకొండలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ ప్రాంతంలో ఐటీడీఏ ఏర్పాటు చేసి గిరిజన ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్రాశంకర్‌నాయక్ డిమాండ్ చేశారు.సోమవారం దేవరకొండ పట్టణ కేంద్రంలో నిర్వహించిన గిరిజనసంఘం సమావేశం లో ఆయన మాట్లాడారు.నల్లగొండ జిల్లాలో గిరిజన ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారన్నారు.ఉపాధి లేక వలస వెళుతున్నారని ,గిరిజన సమస్యల పరిష్కారానికి నల్గొండ జిల్లాలోని దేవరకొండ ప్రాంతంలో ఐటీడీఏ ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.అర్హులైన గిరిజనులందరికీ గృహలక్ష్మీపథకం వర్తింపజేయాలని కోరారు.జిల్లాలో గిరిజన సమస్యలపై డిక్లరేషన్‌సభను త్వరలో నిర్వహించి గిరిజనుల వ్యతిరేకమైన పార్టీలకు ఓడించాలని ప్రజలకు పిలుపు ఇస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రమావత్ పాండునాయక్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్లవెంకటయ్య, నాగటి నాగరాజు ,తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే లక్ష్యం

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్



ఆపదలో ఉన్న వారిని తన వంతు సహాయం చేసి ఆదుకోవడమే తన లక్ష్యమని డివైఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు గడగోజు రవీంద్ర చారి అన్నారు.. సోమవారం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో కట్టంగూర్ మండలం పాలెం గ్రామానికి చెందిన గోవిందమ్మకు అత్యవసరంగా రక్తం అవసరం ఉండడం తో విషయం తెలుసుకుని 22వ సారి రక్తదానంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నర్రా రాఘవరెడ్డి రెడ్డి ఇచ్చిన స్ఫూర్తితో.. ఆపదలో ఉన్న పేదప్రజలను ఆదుకుంటామన్నారు. అనేకమంది వైద్యానికి డబ్బులు పెట్టలేక ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆయన వెంట కక్కిరేణి స్టాలిన్,వెంకటాచారి ఉన్నారు.

బదిలీలు,పదోన్నతులు చేపట్టాలి

నవతెలంగాణ-కేతెపల్లి

ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు లను చేపట్టి ,పాత పెన్షన్ విధానం ను పునరుద్దరించాలని టీఎస్‌యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని వివిధ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలని,బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని,డీఈఓ, డిప్యూటీ ఇఓ,ఎంఈఓ తదితర పర్యవేక్షణాధికారుల పోస్టులను మంజూరు చేసి రెగ్యులర్ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి,జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు టి.నర్సింహమూర్తి,మండల శాఖ అధ్యక్షప్రధాన కార్యదర్శులు బి.మధు,ఆర్.రఘు, నాయకులు పి.శ్రీధర్,యం.చంద్రశేఖర్,ఆర్.రాకేష్‌కుమార్ కె.శ్రీనివాస్,బి.వేణుగోపాల్,పి.జయసాగర్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ఐపాస్ దరఖాస్తులను ఆమోదించాలి

- కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్గొండడెస్క్

టీఎస్- ఐపాస్ కింద పరిశ్రమల స్థాపనకై వచ్చిన దరఖాస్తులు అన్ని అర్హతలతో ఉన్నట్లయితే సాధ్యమైనంత త్వరగా ఆమోదించాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరం లో నిర్వహించిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ, టీఎస్ ఐపాస్ కమిటీ సమావేశంలో ఆయన టీఎస్- ఐపాస్ కింద పరిశ్రమల స్థాపన అనుమతి కై వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ టీఎస్- ఐపాస్ కింద పరిశ్రమల స్థాపనకు సుమారు 20 శాఖలు అనుమతులు ఇవ్వవలసి ఉంటుందని, సింగిల్ విండో పద్ధతిన వీటన్నిటికీ అనుమతులు ఇస్తున్నందున అన్ని దరఖాస్తులు సక్రమంగా ఉన్నట్లయితే అలాంటి వాటికి ఎలాంటి ఆటంకాలు లేకుండా సాధ్యమైనంత త్వరగా అనుమతించాలన్నారు. ఆయా శాఖల లాగిన్లలో దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా చూసుకోవాలని తెలిపారు. టీఎస్- ఐ పాస్ కింద 12 దరఖాస్తులు రాగా ఆయా శాఖల అధికారులు వాటిని పరిశీలించి పెండింగ్ దరఖాస్తులకు ఆమోదం తెలపాలన్నారు.. టీ -ప్రయిడ్ కింద వచ్చిన 153 అర్హత గల దరఖాస్తుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు ఔత్సాహిక ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ పారిశ్రామిక వేత్తలకు ఇచ్చే సబ్సిడీ శాతం విషయమై బ్యాంకర్లతో పూర్తిస్థాయిలో సమీక్షించిన తర్వాత ఆమోదించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ లు హేమంత్ కేశవ్ పాటిల్,జె.శ్రీనివాస్, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వర రావు, ఏడిగణేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడిఎల్ శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

మల్లేశ్ కుటుంబానికి రూ.70వేల ఆర్థికసాయం

నవతెలంగాణ -మునుగోడు

మండలంలోని కొంపెల్లి గ్రామానికి చెందిన జాల మల్లేష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. గ్రామస్తులు విరాళంగా సేకరించిన 70 వేలను సోమవారం గ్రామ సర్పంచ్ జాల వెంకన్న యాదవ్ కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో నడుపుతూ కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న మల్లేష్ అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమపాకపనేజ ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో దాం యాదయ్య, ఎడ్ల మల్లేష్, వెంకన్న,నరసింహ,సురేష్,కృష్ణ, శంకర్, లింగస్వామి, కుమార్,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



పోలీస్ కుటుంబాలకు ఆర్థిక భరోసా

నవతెలంగాణ-నల్గొండడెస్క్

నకిరేకల్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తూ గుండెపోటు తో మరణించిన ఏఎస్ఐ యస్.యాదగిరి సతీమణి అరుణ కి జిల్లా అడిషనల్ ఎస్పీ కె ఆర్ కె ప్రసాద్ రావు జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో 7,97,900 రూపాయల భద్రతా చెక్కు అందజేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చనిపోయిన పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ధి సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామన్నారు. చనిపోయిన పోలీస్ కుటుంబాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ దయాకర్, జూనియర్ అసిస్టెంట్ మాదవి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



పేద విద్యార్థులకు ప్రోత్సాహకం

నవతెలంగాణ-నకిరేకల్

ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థులకు బిజిఆర్ ఫౌండేషన్ ప్రోత్సాహం ఎల్లవేళలా ఉంటుందని ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు పేర్కొన్నారు సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ఎస్సీ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బిజిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలకు చెందిన జి ప్రజ్వల 9.8 గ్రేడ్ సాధించి ఎస్ఎస్సీలో మొదటి స్థానంలో నిలిచి బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన విద్యార్థినికి రూ 10 వేలు, 9.5 సాధించిన కొండ నికితకు రూ. 5000, సిహెచ్ శివ నాగేంద్ర కు రూ. 5000 అందజేసినట్లు చెప్పారు. చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రోత్సాహం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, బిజిఆర్ సైన్యం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-చండూరు

ఆర్థిక ఇబ్బందులతో మహిళా ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం గట్టుప్పల మండలంలో చోటు చేసుకుంది. మృతురాలి తల్లి బన్నే రాములమ్మ ఫిర్యాదు మేరకు చండూరు ఎస్సై సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. గట్టుప్పల్ మండలంలోని తేరటుపల్లి గ్రామానికి చెందిన అచ్చిన బౌరమ్మ(38) భర్త మల్లయ్యతో ఆర్థిక ఇబ్బందులతో సంసారం గడవక చిన్న చిన్న తగాదాలు జరిగేవి, అదే క్రమంలో మనస్థాపం చెందిన ఆమె శనివారం తెల్లవారుజామున ఇంట్లో ఉన్న పత్తి చేనుకు ఉపయోగించే మోనోక్రోటోపస్ క్రిమిసంహారక మందును తాగి అపస్మారక స్థితిలో పడిపోవడంతో, ఇంటి పక్కనే ఉన్న వ్యక్తులు గమనించి భర్తకు చెప్పారు. వెంటనే చికిత్స నిమిత్తం నల్గొండకు తరలిస్తుండగా అప్పటికే మృతి చెందినట్లు మునుగోడు డాక్టర్లు చెప్పారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం నల్గొండ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

తప్పిపోయిన వ్యక్తి ఆచూకీ కోసం కుటుంబసభ్యుల ఎదురుచూపులు

నవతెలంగాణ-తుంగతుర్తి

మండలపరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన బోర లింగయ్య తండ్రి నర్సయ్య వయస్సు (38). యాదవ కులం గల వ్యక్తి ఆదివారం సాయంత్రం నుండి కనిపించడం లేదు.మూడు రోజుల కింద ఆరోగ్యం బాగా లేకపోవడంతో సూర్యాపేట ఏరియాహాస్పిటల్‌లో జాయిన్ చేశారు.ఆదివారం సాయంత్రం భార్యతో గొడవ పెట్టుకొని రాత్రి 10 గంటల తర్వాత హాస్పిటల్ నుంచి పారిపోయాడు.ఆచూకీ తెలిసినవారు 9014809073కు సమాచారం ఇవ్వగలరని కుటుంబసభ్యులు ప్రార్థిస్తున్నారు.

విద్యుత్ అమరవీరుల సేవలు మరువలేనివి

నవతెలంగాణ-చిలుకూరు

విద్యుత్ అమరవీరుల సేవలు మరువలేనిని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జే.నర్సింహారావు అన్నారు.సోమవారం మండలంలోని బేతవోలు గ్రామంలో విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.విద్యుత్‌శాఖలో ఉద్యోగాలు ప్రమాదకరమైన తెలిసినప్పటికీ ఉద్యోగరీత్యా తన విధులు నిర్వహించడంలో విద్యుత్ ఉద్యోగులు సఫలీకృతమైతున్నారన్నారు.అటువంటి ఉద్యోగస్తులు మరణిస్తే వారికి ఘనంగా నివాళులర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి నాగాటి చిన్నరాములు, రైతు సంఘం మండల అధ్యక్షులు వై.లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారసాని వెంకటేశ్వర్లు,పిల్లి వీరమల్లు, కృష్ణ, రాంబాబు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలివ్వాలి

నవతెలంగాణ-చివ్వెంల



మండల వ్యాప్తంగా పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు.సోమవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు.ప్రజలకు. ప్రభుత్వానికి వారిధిగా ఉంటూ నిత్యం తమ దృష్టికి వచ్చిన అనేక సమస్యల ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కారం కోసం నిస్వార్థంగా కృషి చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ప్రభుత్వం వెంటనే ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టులలో అత్యధిక మంది ఎస్సీ,ఎస్టీ, బడుగు, బలహీన వర్గాలకు చెందిన పేదలని,వారికి ఎలాంటి ఆదాయ వనరులు లేవన్నారు. ప్రభుత్వం ఎన్నో ఏండ్ల నుండి మండలంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని నోటిమాటలు చెబుతున్నారే తప్ప నేటికీ అమలు చేయడం లేదన్నారు.ప్రభుత్వం తక్షణమేజర్నలిస్టులందరికీఇంటి స్థలం మంజూరు చేసి,వారికి గృహలక్ష్మి పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించాలని కోరారు.



కాంగ్రెస్ అధిష్టానం ఆదేశిస్తే కోదాడ బరిలో ఉంటా

- సాముల జయపాల్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

కాంగ్రెస్ అధిష్టానం ఆదేశిస్తే కోదాడ బరిలో ఉంటానని సాముల జైపాల్‌రెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ సాముల జైపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెస్ బంకెట్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ అధిష్టానం ఆశీర్వదించి ఎమ్మెల్యే టికెట్ ఇస్తే ఎమ్మెల్యేగా కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు చేయడంతో పాటు ప్రత్యేక కార్యాచరణతో నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు.మోతె, నడిగూడెం నాన్ ఆయకట్టు ప్రాంతాలకు సాగునీరందించేందుకు కృషి చేస్తానన్నారు.జైపాల్‌రెడ్డి ఫౌండేషన్‌తో కొద్దిమందికి మాత్రమే సేవలందించే అవకాశం ఏర్పడిందన్నారు.అదే ఎమ్మెల్యేగా లక్షలాది మంది ప్రజలకు సేవ చేసే అవకాశం ఉంటుందని ఉన్నత విద్యలు అభ్యసించి అమెరికాలో ఉద్యోగం వ్యాపారాలు చేస్తూ వాటిని వదిలివేసి ప్రజల కోసం కోదాడ ప్రాంత వాసినిగా వచ్చానన్నారు. కోదాడ ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు.కొద్ది రోజుల నుండి కోదాడ నియోజకవర్గవ్యాప్తంగా 35 గ్రామాలు మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి స్ఫూర్తితో పాదయాత్ర చేశానన్నారు.గ్రామ గ్రామాన ప్రజలు అనేక సమస్యలతో ఉన్నారని, ప్రజలందరి సమస్యలు తెలుసుకున్నానని ఎమ్మెల్యేగా విజయం సాధించి కాంగ్రెస్ నుండి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.గ్రామాల్లో బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలకు ఆసరా పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు.దళిత, గిరిజనబంధు,కౌలు రైతుల సమస్యలపై పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులతో పోటీ పడలేకపోతున్నారన్నారు.ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు.గ్రామాల్లో వైద్య సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యేగా ప్రతి నియోజకవర్గంలో 100 పడకల వైద్యశాల నిర్మాణానికి కృషి చేస్తానన్నారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనను ఆశీర్వదించి టికెట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

బషీర్‌బాగ్ అమరవీరుల త్యాగాలు వృథాకావు

నవతెలంగాణ-కోదాడరూరల్

బషీర్‌బాగ్ అమరవీరుల త్యాగాలు వృథా కావని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ ముందుకు రావాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మిట్టగనుపుల ముత్యాలు అన్నారు.సోమవారం పట్టణంలోని హమాలీ అడ్డా వద్ద బషీర్‌బాగ్ అమరవీరుల 23వ వర్ధంతి నిర్వహించారు.2000 సంవత్సరంలో ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం పెంచిన విద్యుత్‌చార్జీలు తగ్గించాలన్నారు. వేలాది మంది ప్రజలు పెద్దఎత్తున హైదరాబాద్ బషీర్‌బాగ్‌లో పోరాటం చేస్తున్న సందర్భంలో పోలీసు మూకలు ప్రజలపై మూకుమ్మడిగా దాడి చేసి లాఠీలు, తూటాలు, వాటర్ కాన్వాయిస్ గుర్రాల స్వారీతో అనేకమంది ప్రజల ప్రాణాలను బలిగొన్నారన్నారు.ప్రజాసమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు పార్టీలు నిత్యం పోరాటాలు చేస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ టౌన్ కమిటీసభ్యులు దాసరి శ్రీనివాస్, ప్రజాసంఘాల నాయకులు గంటనాగరాజు, జె.సాయి, వీరయ్య, వెంకన్నసత్యం, భుజంగరావు, గద్దపాటి కిరణ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తిలో...



హుజూర్‌నగర్‌లో...

తుంగతుర్తి: నాడు తెలుగుదేశం ప్రభుత్వం చంద్ర బాబునాయుడు పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా చేపట్టిన నిరసన ర్యాలీలో బషీర్బాగ్లో జరిగిన కాల్పులలో మరణించిన విద్యుత్ అమరవీరులకు నివాళులర్పిస్తూ తుంగతుర్తి మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహా ర్లర్పించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు మాట్లాడారు.ఆనాడు నూతనంగా తెచ్చిన విద్యుత్‌సంస్కరణలను వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు చేపట్టిన ఆందోళన కార్యక్రమాల్లో చంద్రబాబునాయుడు పోలీసులచే జరిపిన కాల్పుల్లో ముగ్గురు అమరులయ్యారన్నారు.వారి మరణం వృథాకాదని, ఆయన ఆశయ సాధన కోసం ముందుకుపోతున్నామని తెలిపారు. సెప్టెంబర్ ఒకటి నుండి 7 వరకు జరిగే నిరసన కార్యక్రమంలో ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడ్తామన్నారు.ప్రజలు సంపూర్ణమైన మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్,కందాల శంకర్‌రెడ్డి,సీనియర్ నాయకురాలు మాజీ జెడ్పీటీసీ తాటి విజయమ్మ, మేడే ప్రభాకర్, రమేష్, నాగమ్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: విద్యుత్ పోరాటంలో అమరులైన వారి త్యాగాల స్ఫూర్తితో ఉద్యమిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు అన్నారు.సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో సీపీఐ(ఎం) పార్టీ పట్టణ, మండల కమిటీ సభ్యులు అమరవీరుల బషీర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి తెలుగుదేశం పార్టీ అనాగరికత ప్రభుత్వ దమనకాండకు వ్యతిరేకంగా నిలబడి రాక్షస పోలీసుల లాఠీదెబ్బలకు, తుపాకీ తూటాలకు రక్తం చిందించిన అమరవీరుల త్యాగాలు వృథా కాబోవన్నారు.వారి త్యాగాల స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించే ప్రభుత్వాలపై పోరాడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి,దుగ్గి బ్రహ్మం,పార్టీ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, పార్టీ పట్టణకార్యదర్శి వర్గసభ్యులు తుమ్ముకొమ్మయోనా,శీలం శ్రీను,రేపాకుల మురళి, నర్సింగ్ లింగమ్మసింగిల్ విండో డైరెక్టర్ ఇందిరాల లక్ష్మీ, జక్కుల వెంకటేశ్వర్లు,చిన్నం వీరమల్లు, పట్టణకమిటీ సభ్యులు శీలం సంభయ్య,ఎలక సోమయ్య, శీలం వెంకన్న, నకినబోయిన శంభయ్య,పాశం వీరబాబు,దుగ్గి సాయిబాబ వెంకన్న,అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

ఎడమకాల్వకు నీటిని విడుదల చేయాలని ధర్నా

నవతెలంగాణ-నేరేడుచర్ల



నాగార్జునసాగర్ ఎడమకాల్వకు నీటిని విడుదల చేయాలని కోరుతూ సోమవారం నేరేడుచర్ల ప్రధాన కూడలి వద్ద వివిధ గ్రామాల రైతులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల రైతులు మాట్లాడారు.సాగర్ ఆయకట్టు పరిధిలోని మెట్టపైర్ల కింద, బోర్లు, బావుల కింద సాగుచేసిన పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు.భూగర్భజలాలు అంతకంతకు అడుగంటిపోతున్నాయన్నారు.గ్రామాల్లో తాగునీటికి సైతం ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే ప్రభుత్వం ఎడమకాల్వకు నీరందించి ఎండిపోతున్న పంటలను కాపాడాలన్నారు.గతంలో 1996లో ఇలాగే కరువు పరిస్థితులు ఎదురైనప్పుడు నాటి సీఎం చంద్రబాబునాయుడు సాగర్ జలాశయంలో 496 అడుగులు ఉండగా తాగునీటి అవసరాల కోసం వారబందీ పేరుతో నీటిని విడుదల చేశారని గుర్తు చేశారు.ప్రస్తుతం సాగర్ జలాశయంలో 522.2అడుగుల నీటి నిల్వ ఉన్నందున రైతుల సంక్షేమమే తమ సంక్షేమమని చెప్తున్నా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నీటి విడుదల చేసి సాగు తాగునీరందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బక్కయ్యగూడెం, మేడారం, పత్తేపురం వైకుంఠాపురం, జానలదిన్నె, కందులవారిగూడెం, ఇంజంవారిగూడెం, దిర్శించర్ల,వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఎర్రజెండా ముద్దుబిడ్డ మోలుగురి వెంకయ్య



నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఎర్రజెండ ముద్దుబిడ్డ మోలుగురి వెంకయ్య అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు.మండలంలోని తంగెళ్లగూడెం గ్రామానికి చెందిన ఆ పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ వార్డు సభ్యులు మోలుగురి వెంకయ్య ఆరోగ్య కారణంగా సోమవారం మృతి చెందగా ఆయన దేహంపై ఎర్రజెండాను కప్పి పూలమాలలేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకయ్య చనిపోవడం తెలిసి ఏడాదికింద ఎర్రజెండగుడ్డ తెచ్చుకొని ఇంట్లో పెట్టుకుని నేను చనిపోయిన తర్వాత ఈ ఎర్రజెండా గుడ్డ నామీద కప్పాలని వారి కుమారులతో,పార్టీ వాళ్ళతో కాకుండా చుట్టుపక్కల వారితో కూడా చెప్పేవారన్నారు.నిరంతరం ఎర్రజెండా బాటలో నడిచేవాడిని, జీవించే వరకు ఎర్రజెండా బిడ్డగానే ఉంటానని అని ఎందరికో ఆదర్శంగా నిలిచిన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చినపంగి నరసయ్య, వీరబోయిన రవి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు, పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, మండల కమిటీ సభ్యులు మడ్డి అంజిబాబు, గుర్రం గోపాలరెడ్డి, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, కొండమిది రాములు, ములుగురి సోమయ్య ములుగురి సుధాకర్, అబ్బగాని భిక్షం, నందిగామ సైదులు, కొండమీది గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ బోర్డు సభ్యునిగా రాంరెడ్డి నియామకం గర్వించదగిన విషయం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన టీటీడీ బోర్డు దేవస్థానం సభ్యుడుగా హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సామల రాంరెడ్డి నియామకం ఎంతో గర్వించదగిన విషయమని సీనియర్ సివిల్ జడ్జి శ్యాంకుమార్, జూనియర్ సివిల్‌జడ్జి మారుతిప్రసాద్ అన్నారు.సోమవారం కోర్టు ప్రాంగణంలో సామలరామిరెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 30 ఏండ్లుగా సంవత్సరాలుగా వారి అసోసియేషన్ అధ్యక్షుడిగా సామల రామిరెడ్డి పనిచేస్తున్నాడని ఆయన టీటీడీ బోర్డు సభ్యుడిగా నియామకం కావడం ఈ ప్రాంతానికే గర్వంగా ఉందఈ సందర్భంగా రోడ్డు ప్రాంగణంలో పలు న్యాయవాదులు ,న్యాయ సిబ్బంది ఘనంగా సన్మానించారు.బార్ అసోసియేషన్ బాధ్యులు కాల్వ శ్రీనివాసరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు ,ఏజీపీలు, పీపీలు పాల్గొని అభినందించారు.ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం వెంకటేశ్వరస్వామికి సేవ చేసుకునే భాగ్యం దక్కడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు .టీటీడీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

బేటి బచావో..బేటి పడావోకు జిల్లాలో అధిక ప్రాధాన్యతనివ్వాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

బేటి బచావో..బేటి పడావోకు జిల్లాలో అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ యస్. వెంకట్రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో బేటి బచావో బేటి పడావో గోడ పత్రికను అదనపు కలెక్టర్లు ప్రియాంక, వెంకట్‌రెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళ సంక్షేమం, విద్యా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయనితెలిపారు.జిల్లాలో ఈ పథకం ద్వారా మెరుగైన సేవలు అందాలని సూచించారు. బేటి బచావో బేటి పడావో ఈ పథకం ముఖ్యఉద్దేశం బడి మాని వేయయబడిన పిల్లల సంఖ్యను తగ్గించడం, రుతుక్రమ పరిశుభ్రత నిర్వహణ, సంస్థాగత కాన్పులను 95 శాతం లేదా అంతకంటే ఎక్కువకు పెంచడం, ప్రాథమిక,మాధ్యమిక విద్య పిల్లల నమోదును పెంచడం, జనన పూర్వ సంరక్షణ కోసం మొదటి త్రైమాసికంలో గవర్నమెంట్ హాస్పిటల్లో అలాగే ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో నమోదుశాతాన్ని పెంచడం పథకం ఉద్దేశమన్నారు.ఈ కార్యక్రమంలో కన్సర్నెస్ డిపార్ట్మెంట్స్‌కి సంబంధించిన జిల్లా అధికారులు,ఐసీడీఎస్ పీడీ జ్యోతి పద్మ,డీఆర్డీఏ పీడీ కిరణ్‌కుమార్, డీఎంహెచ్ఓ హర్షవర్ధన్, డీఈవో అశోక్, డీపీఆర్ఓ రమేష్‌కుమార్, డిపిఓ యాదయ్య, జిల్లా య డిహెచ్‌ఈడబ్ల్యు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలను వెంటనే పరిష్కరించాలి



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విన్నపాలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు.సోమవారం నూతన కలెక్టరేట్ సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఏ.వెంకట్రెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సీహెచ్. ప్రియాంకతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో పలు భూ సమస్యలపై తహసీల్దార్, ఆర్డీఓలకు 35 దరఖాస్తులు వచ్చాయని,మిగిలిన శాఖలకు 13 దరఖాస్తులు వచ్చాయన్నారు.ముందుగా కలెక్టరేట్‌లో వికలాంగుల నుండి కలెక్టర్ స్వయంగా దరఖాస్తులను స్వీకరించారు.సంపదవనాల కోసం తహసీల్దార్లు, ఇరిగేషన్ ల్యాండ్స్ నివేదికను సోమవారం సాయంత్రంలోగా పంపించాలని తెలిపారు.భూ సమస్యలపై వస్తున్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కొత్త మాడ్యూల్స్ ప్రవేశపెట్టిందని వీటి ద్వారా భూ సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి వీలవుతుందన్నారు.తహసీల్దార్లు భూ సమస్యలపై వచ్చే దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి తగు నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న స్వీపర్లకు జీతం ఇవ్వకపోవడంపై కలెక్టర్ మండిపడ్డారు. వెంటనే మూడు నెలల జీతం అందించేలా తహసీల్దార్లు తగు చర్యలు తీసుకోవాలని వెబ్‌ఎక్స్ ద్వారా తెలిపారు. ఇంకా కొన్ని శాఖలు నూతన కలెక్టర్ సముదాయానికి రాలేదని అన్ని శాఖలు ఈనెల 31వ తేదీలోగా నూతన కలెక్టరేట్ కార్యాలయానికి రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ కిరణ్‌కుమార్, జెడ్పీ సీఈఓ సురేష్‌కుమార్, డీపీఓ యాదయ్య, డీఎఫ్ఓ సతీష్‌కుమార్, డీటీడీఓ శంకర్, సీపీఓ వెంకటేశ్వర్లు, డబ్ల్యూఓ జ్యోతిపద్మ, ఎస్సీ వెల్ఫేర్ దయానందరాణి, డీఈఓ అశోక్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సాగర్ నీటిని వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-మునగాల

సాగర్ ఎడమ కాల్వకు వెంటనే నీటిని విడుదల చేసి ఎండిపోతున్న వరి పంటలను కాపాడాలని రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవరం వెంకట్‌రెడ్డి కోరారు.సోమవారం మునగాలలో రైతు సంఘం ఘండల కమిటీ ఆధ్వర్యంలో ఎండుతున్న వరిపొలాలను పరిశీలించి మాట్లాడారు.ఈ వానకాలంలో రైతులు వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి బోర్లు,బావుల కింద వరి పంటలను సాగు చేశారని తెలిపారు. నెల రోజులుగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో భూగర్భజలాలు అడుగంటడంతో పంటపొలాలు ఎండిపోతున్నాయన్నారు.వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి రైతులు దివాళా తీసే పరిస్థితి దాపురించిందన్నారు.గతంలో నాగార్జునసాగర్‌లో 480 అడుగుల నీటిమట్టం ఉన్నప్పుడే సాగుకు నీటిని విడుదల చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం సాగర్‌లో 518 అడుగులు నీటిమట్టం ఉన్నా కూడా ప్రభుత్వం నీటిని విడుదల చేయక పోవటం శోచనీయంగా వుంద న్నారు. వారందబంది పద్ధతితోనైనా నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకో వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండలకార్యదర్శి గడ్డం వినోద్, రైతులు వేట శివాజీ, వేట అశోక్, ఉప్పుల సీతారెడ్డి, ఉప్పుల కృష్ణారెడ్డి, గడ్డం గురుమూర్తి, సిరికొండ శంకర్, మండవ శేషు, సాగర్ల శ్రీను పాల్గొన్నారు.





బేతవోలును ఆదర్శ గ్రామంగా మారుస్తా

నవతెలంగాణ-చిలుకూరు

బేతవోలును ఆదర్శగ్రామంగా మారుస్తానని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.సోమవారం మండలంలోని బేతవోలు గ్రామంలో రూ.60 లక్షలతో ఐదు అంగనవాడీ కేంద్రాల భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. గ్రామ సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకటరెడ్డి,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నలజోలు శ్రీనివాసరెడ్డి,ఎంపీటీసీలు నెమ్మాదిసైదాబాబు, వట్టికూటి ధనమూర్తి, పీఏసీఎస్ చైర్మెన్ భాష్యం సైదులు, వైస్‌చైర్మెన్ అక్కెనపల్లి జానకిరామాచారి, గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లూరి శ్రీను ,ఉపసర్పంచ్ బిట్టు అంతయ్య,బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సామల రామిరెడ్డికి అభినందనలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి మండలి బోర్డ్ సభ్యుడుగా ఎన్నికైన హుజూర్‌నగర్ అసోసియేషన్ అధ్యక్షుడు సామల రామిరెడ్డిని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్ సన్మానించారు.ఈ సందర్భంగా నాగన్నగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనూ నల్లగొండ జిల్లాలోని నూతనంగా వెంకటేశ్వరస్వామి ఆలయాలు నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు.గతంలో ఉన్న ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు

చేతకాని హామీలిస్తున్న వారిని నమ్మి మోసపోవద్దు

నవతెలంగాణ-కోదాడరూరల్

ఎన్నికల సమయం చేతకాని హామీలు ఇస్తున్న వారిని నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.ఆదివారం పట్టణంలోని మేళ్లచెర్వు కాశీనాథం ఫంక్షన్‌హాల్‌లో శారీరక వికలాంగులకు అలింకో సంస్థ ద్వారా వికలాంగుల పర్సంటేజీని గుర్తించి త్వరలో వారికి ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీలు చింత కవితా రాధారెడ్డి, యాతాకుల జ్యోతిమధుబాబు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ వెంపటి పద్మామధుసూదన్, పట్టణ పార్టీ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, మండలఅధ్యక్షులు తొగరురమేశ్, సర్పంచులఫోరంమండలఅధ్యక్షులు వెంకట నర్సయ్య, జొన్నలగడ్డ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రూ.10 వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నేరేడుచర్ల

లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో రోడ్డుప్రమాదబాధితుని కుటుంబానికి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. పగిళ్ళ సూర్యనారాయణ వృత్తి రిత్యా మిర్యాలగూడలో వాహనచోదకవృత్తితో కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం సాగిస్తూవుండగా ప్రమాదవశాత్తు కొన్నాళ్ళ కింద రోడ్డు ప్రమాదానికి గురై రెండు కాళ్ళు దెబ్బతిని నడవ లేని స్థితికి చేరాడు.తనకు ఇద్దరు అమ్మాయిలు సంతానం ఇంటర్, పదవతరగతి చదువుచున్న వారి చదువులు ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారాయి.ఇదే సమయంలో కొంతకాలంగా తల్లి కుమారి అనారోగ్యం బారినపడి కుటుంబం ఇంకా దయనీయస్థితికి చేరింది వీరి పరిస్థితి గమనించిన లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో స్పందించి సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ చల్లా ప్రభాకరరెడ్డి, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ బట్టు మధు, జోన్ చైర్మెన్ యడవల్లి సత్యనారాయణరెడ్డి, జిలకర రామస్వామి చిత్రం విశ్వనాథం, కోశాధికారి ఎల్.రామకృష్ణ ఎస్‌కె.యూసుఫ్ గంటా రంగారెడ్డి, సుందరరావు పాల్గొన్నారు.



మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శిగా నాగేశ్వరరావు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన పాత్రికేయుడు కోలా నాగేశ్వరరావు ఎన్నికయ్యారు.ఆదివారం హైదరాబాదులో మున్నూరు కాపు సంఘం ప్లీనరీ సమావేశం నిర్వహించారు.సోమవారం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ కోలా నాగేశ్వరరావుకు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నిర్వాహక కార్యదర్శిగా నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కోలా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్నూరు కాపులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరంపోరాటం చేస్తానని తెలిపారు.కాపులకు జనాభాప్రతిపాదికన అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల టికెట్లను కేటాయించాలన్నారు.స్థానిక సంస్థలలో కూడా రిజర్వేషన్లు కలిపించాలన్నారు.అన్ని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ఆర్థికంగా వెనకబడిన మున్నూరు కాపులకు అందేలా ప్రభుత్వం చూడాలన్నారు,కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు జిల్లేపల్లి వెంకటేశ్వరరావు,కార్తీక్,మహేందర్, మహేందర్‌నాయుడు, రాము వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు మండలస్థాయి పోటీలే తొలిమెట్టు

నవతెలంగాణ-పాలకవీడు

క్రీడాకారుడుగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే మండల స్థాయి పాఠశాల ఆటల పోటీలే తొలిమెట్టని ఎంఈఓ చత్రు నాయక్,ఎంపీటీసీలఫోరం మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్ లు తెలిపారు.సోమవారం స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీల ప్రారంభ సమావేశంలో పాల్గొని మాట్లాడారు.విద్యార్థిని విద్యార్థులువిద్యారంగంతో పాటు క్రీడారంగంలో కూడా రాణించాలన్నారు.క్రీడా రంగంలో ప్రతిభ కనబరిచిన వారికి ఉన్నత విద్య లో,ఉద్యోగాలలో రెండు శాతం రిజర్వేషన్ సౌకర్యం ఉందని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రభుత్వాలు సముచిత స్థానం కల్పిస్తాయని విద్యార్థులు పీవీ.సింధు, నీరజ్ లను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.అనంతరం ఉపాధ్యాయులతో కలిసి వాలీబాల్ పోటీలు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మెన్ షేక్‌జాని, ప్రధానోపాధ్యాయులు ఎం.బాలునాయక్, శ్రీరామ్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్,సునీత,నాగయ్య,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కొనతం వెంకట్‌రెడ్డి,ఉపేందర్,శ్రీరామ నుజం, షేక్ సిద్దిఖ్,కవిత, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వట్టెజానయ్యయాదవ్‌పై కక్షసాధింపు చర్యలు మానుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ వట్టెజానయ్యయాదవ్‌పై మంత్రి జగదీశ్‌రెడ్డి కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవి డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు.వట్టెపై పెట్టిన అక్రమకేసులను వెంటనే ఎత్తివేయాలని కోరారు.సూర్యాపేట నియోజకవర్గంలో వట్టెజానయ్యయాదవ్ తనకు పోటీగా వస్తున్నారని భావించి మంత్రి అధికార దుర్వినియోగంతో అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. ఒక్క రోజులోనే జానయ్య యాదవ్ పై 71 కేసులు పెట్టడం అనేది భారతదేశంలోని ఎక్కడా జరగలేదన్నారు.మంత్రి అధికారమదంతో విర్రవీగుతున్నారని విమర్శించారు.వెంటనే మంత్రిని పదవి నుండి భర్తరఫ్ చేయాలని కోరారు.లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా గొర్రెల,మేకల పెంపకందారులను, గొల్ల,కురమలు, యాదవులను సమీకరించి మంత్రి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కడెంలింగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కంచుగట్ల శ్రీనివాస్,కదారి లింగయ్య,జిల్లా నాయకులు గోపనబోయిన రవి,బొల్లంసంజీవ పాల్గొన్నారు.

'కేసీఆర్‌కు అధికారం మరో మూడు నెలలే'

నవతెలంగాణ -ఆలేరురూరల్

సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అధికారంలో ఉండేది మరో మూడు నెలలే అని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కొల్లూరు గ్రామంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉందన్నారు ఎన్నికలకు మూడు నెలలు ముందే అభ్యర్థులను ప్రకటించడం సీఎం కేసీఆర్ కు భంగపాటు తప్పదన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య ,మాజీ పాల సంఘం చైర్మన్ దశరథ, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి, నాయకులు బిక్షపతి ,అంజయ్య రంగయ్య ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ -బీబీనగర్

మండలంలోని రాఘవాపురం నుండి ఎర్రబెల్లి తండా వరకు సుమారు ఏడు కిలోమీటర్ల మేర రోడ్డు పనులకు మూడు కోట్ల 37 లక్షల రూపాయలు మంజూరు కాగా పనులు చేపట్టడానికి గత 15 నెలల క్రితం శంకుస్థాపన చేసినప్పటికీ పనులు ప్రారంభం కాలేదు. ఇటీవల మండల కేంద్రంలో లక్ష్మీదేవి గూడం సర్పంచ్ ఎర్రబెల్లి తండా సర్పంచ్ రాఘవాపురం సర్పంచ్ లు ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. దీంతో అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు పనులను సోమవారం ప్రారంభించినట్టు లక్ష్మీదేవి సర్పంచ్ ధర్మ బస్వారెడ్డి తెలిపారు. పనుల్లో నిర్లక్ష్యం ,నాణ్యత లోపం వైస్తే సహించేది లేదని తెలిపారు.

ప్రతి ఇంటికీ ఉపాధి లక్ష్యం

- ప్రజల నమ్మకంతోనే మరోసారి ఆలేరు టికెట్
- కేసీఆర్ నమ్మకాన్ని వమ్ము చేయను
- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



నవతెలంగాణ -యాదగిరిగుట్ట

ఒక గడప నుండి మరో గడపకు పోకుండా ప్రతి ఇంటికి ఉపాధి లక్ష్యంగా ముందుకు సాగుతానని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు.సోమవారం నిర్వహించిన ఆలేరు నియోజకవర్గస్థాయి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆమె మాట్లాడారు.ప్రజల నమ్మకంతోటే మళ్లీ నాకు ముఖ్యమంత్రి కేసీఆర్ టికెట్ కేటాయించారన్నారు.కెసిఆర్ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనన్నారు .ఆలేరు ప్రజలు మళ్లీ తనను ఆశీర్వదించాలని కోరారు.అందరికి అందుబాటులో ఉండి అభివృద్ధిలో ఆలేరును మరింత ముందుకు నడిపిస్తానన్నారు.నియోజక వర్గం లో రోడ్లు డ్రైనేజీ పనులకు వందల కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చామన్నారు. నిరు పెదలకు ఆపరేషన్ కూడా చేయించామన్నారు.యాదగిరిగుట్ట పునర్నిర్మాణాన్ని పూర్తిచేసిన ఘనత కేసిఆర్‌కి దక్కుతుందన్నారు .1280 కోట్లతో ఆలయ నిర్మాణం నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జరగడం అదృష్టం అన్నారు. ఇప్పటికే యాదగిరిగుట్టకు మెడికల్ కాలేజీ కూడా మంజూరైందని తెలిపారు.తొమ్మిది సంవత్సరాల్లో తనకు సాధ్యమైనంతగా ఆలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని పేర్కొన్నారు.ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా యాదగిరిగుట్టలో బిఆర్ఎస్ కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు .ఆలేరు ఎమ్మెల్యే సునీత మహేందర్‌రెడ్డి ప్రత్యేకంగా గిరి ప్రదక్షిణ చేశారు.ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రే వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ మాజీ మార్కెట్ కమిటీచైర్మెన్ గడ్డమీది రవీందర్ , బీఆర్ఎస్ మండలాల అధ్యక్షులు నరేందర్‌రెడ్డి ,గంగుల శ్రీనివాస్ ,రాజిరెడ్డి ,ఖలీల్ ,యాదగిరి,జెడ్పిటిసి తోటకూరి అనురాధ , పీఏసీఎస్ చైర్మెన్ ఇమ్మడి రాంరెడ్డి ,నాయకులు వంటేరు సురేష్ రెడ్డి ,శ్రీధర్ , పాపట్ల నరహరి ,బాబురావు ,ముఖ్యర్ల సతీష్ యాదవ్ పయ్యావుల శీను ,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో ముదురుతున్న గ్రూపు రాజకీయాలు

- పాల్వాయి స్రవంతి, చలమల కృష్ణారెడ్డి పోటాపోటీగా క్యాంప్ ఆఫీసులు ప్రారంభం
- అయో మయానికి గురవుతున్న కార్యకర్తలు



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు తామే ప్రత్యామ్నాయం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ నియోజకవర్గాల్లో నెలకొన్న గ్రూపులను అదుపు చేయడంలో పూర్తిగా విఫలమైందనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి.గ్రామ మండల కమిటీ నియామకాల్లో ఏకపక్షంగా వ్యవహరించాలని ఒకరు..స్వార్థం కోసం రాజకీయం చేస్తున్నారని మరొకరు.. విమర్శలు ప్రతి విమర్శలతో మునుగోడు కాంగ్రెస్ కార్యకర్తలను అయోమయానికి గురి చేస్తున్నారు. మాజీ మంత్రి పాల్వాయి గోవర్ధన్ రెడ్డి మరణానంతరం మునుగోడు కాంగ్రెస్ లో గ్రూపు రాజకీయాలు ఎక్కువయ్యాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో పిసిసి కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి,మాజీ ఏఐసిసి సభ్యురాలు పాల్వాయి స్రవంతి, గ్రూపు రాజకీయాలు నివురుగప్పిన నిప్పుల రాజు కుంటూనే ఉన్నాయని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మునుగోడు ఉప ఎన్నికకు ముందు నుంచి చలమల కృష్ణారెడ్డి, పాల్వాయి స్రవంతి,పున్న కైలాస్ నేత మధ్య గ్రూపు రాజకీయాలు రావణ కష్టంలా రగులుతూనే ఉన్నాయనీ కార్యకర్తలు అంటున్నారు.తాజాగా పాల్వాయి స్రవంతి,పున్నకైలాస్ నేత, ఒక వర్గంగాను చెలమల్ల కృష్ణారెడ్డిని మరో వర్గంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలుస్తుంది. చలమల్ల కృష్ణారెడ్డి మునుగోడు అభ్యర్థిని నేనే అంటూ ప్రకటన చేసుకొని ఆ దిశగా మండల గ్రామ కమిటీలను ఏర్పాటు చేసుకొని కార్యక్రమాలు చేపడుతున్నారు. జూన్ 8న మునుగోడు మండల కేంద్రంలో క్యాంప్ ఆఫీసు సైతం ప్రారంభించారు.ప్రచార రథాలను సైతం సిద్ధం చేసుకున్నారు.నాంపల్లి మండలంలో ప్రజా చైతన్య యాత్రను ప్రారంభించిన ఆయన 100 గ్రామాల వరకు పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నారు. తాజాగా మునుగోడు మండల కేంద్రంలో పాల్గొనే పాల్వాయి స్రవంతి పున్నకైలాస్ నేతలు మరో క్యాంప్ ఆఫీసును ప్రారంభించారు.ఎట్టి పరిస్థితుల్లో మునుగోడులో పోటీ చేసి తీరుతామంటూ తెగేసి చెప్పున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థుల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో పాల్వాయి స్రవంతి, చలమల కృష్ణారెడ్డి,పున్న కైలాస్ నేత,తో పాటు మరో మైనార్టీ నాయకుడు అక్బర్ ఉన్నారు.పాల్వాయి స్రవంతికి గాని పున్న కైలాస్ నేత కు గాని ఇద్దరిలో ఎవరికి అధిష్టానం బీఫామ్ ఇచ్చిన అభ్యర్థి గెలుపు కోసం ఇద్దరం కలిసే పని చేస్తామని కార్యకర్తలతో చెప్తున్నట్టు తెలుస్తుంది.మాకు కాకుండా చలమల కృష్ణారెడ్డికి బీఫామ్ ఇస్తే ఓడించి తీరుతామని బహిరంగంగానే చెప్తున్నట్లు కార్యకర్తలు అంటున్నారు.గ్రామ, మండల కమిటీ నియామకాల్లో చలమల కృష్ణారెడ్డి ఏకపక్షంగా వ్యవహరిస్తూ తన అనుచరులకు మాత్రమే పదవులు కట్టబెట్టారని పాల్వాయి స్రవంతి,పున్న కైలాస్ నేతలు బహిరంగంగానే విమర్శించిన సంగతి పాటకులకు విదితమే.దీంతో చలమల్ల వర్గీయులు స్వార్థం కోసం పాల్వాయి స్రవంతి రాజకీయం చేస్తుందంటూ విలేకరుల సమావేశంలో ప్రతి విమర్శలు చేశారు.పాల్వాయి స్రవంతినే విమర్శిస్తావా అంటూ పున్న కైలాస్ మునుగోడు మండల కేంద్రంలో చలమల కృష్ణారెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. దీంతో చెల్లమల్ల కృష్ణారెడ్డి కైలాస్ నేత వర్గాల మధ్య తీవ్ర రభస జరిగింది.పోలీసులు జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అనంతరం పాల్వాయి స్రవంతి వర్గీయులు విలేకరుల సమావేశం పెట్టి చలమల కృష్ణారెడ్డి ప్రవర్తన మార్చుకో అంటూ హెచ్చరిక చేశారు.చలమల కృష్ణారెడ్డి పాల్వాయి స్రవంతి గ్రూపు రాజకీయాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. మునుగోడు కాంగ్రెస్ లో ఇంత జరుగుతున్న అధిష్టానం పట్టించుకోకపోవడం కారణంగానే గ్రూప్ రాజకీయాలు నివురుగప్పిన నిప్పుల రగులుతూనే ఉన్నాయని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పార్టీ నిర్ణయించిన వ్యక్తులకు కాకుండా వ్యతిరేకంగా పనిచేసే వారిపై రాజకీయంగా వేటు వేయాలని కార్యకర్తలు కోరుకుంటున్నారు.నాయకులారా మీ గ్రూపు గోలలు పక్కన పెట్టి పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పని చేయండి అంటూ కార్యకర్తలు వేడుకుంటున్నారు.గ్రూపు రాజకీయాలతో కాంగ్రెస్ కు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బీఆర్ఎస్‌తోనే మునుగోడు అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



నవతెలంగాణ-చౌటుప్పల్

బీఆర్ఎస్ పార్టీతోనే మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామంలోని శుభం ఫంక్షన్‌హాల్లో ఆ పార్టీ మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని పేర్కొన్నారు. ఆసరా పింఛన్లు, ఉచిత విద్యుత్తు, రైతుబంధు, రైతుభీమా, గృహలక్ష్మీ, కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ మరెన్నో పథకాలను విజయవంతంగా అమలుచేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయన్నారు. మునుగోడు గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు బండమీది మల్లేశం, ఎమ్‌డి.బాబాషరీఫ్, ఆలె నాగరాజు, గ్రంథాలయ చైర్మన్ ఉడుగు మల్లేశ్‌గౌడ్, మార్కెట్ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు చిరందాసు ధనుంజయ, గుండెబోయిన వెంకటేశ్‌యాదవ్, ఢిల్లీ మాధవరెడ్డి, కానుగుల వెంకటయ్య, తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, వల్లందాసు సతీశ్‌గౌడ్, కానుగుల శేఖర్, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, నల్ల గణేశ్, గోశిక నర్సింహా, రమణగోని రఘు, బొంగు శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

మినిమం టైంస్కేల్ అమలు చేయాలని వినతి

నవతెలంగాణ -భువనగిరి రూరల్

విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలని కోరుతూ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ అధ్యక్ష, కార్యదర్శులు మంగ పాండరి దొమ్మాట భాస్కర్ లు సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విద్యాశాఖలో గత 15-20 సంవత్సరాలుగా విద్యా శాఖలో పనిచేస్తూ అతి తక్కువ వేతనాలు తీసుకుంటున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైమ్స్ స్కేల్ అమలు చేయాలని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు టైం స్కేల్ సాధించేవరకు నిరంతరంగా ఉద్యమాలు నిర్వహిస్తామని, అందులో భాగంగానే 29, 30 తేదీలలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రేలే దీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కోశాధికారి శ్రవణ్ రవిప్రసాద్, విజయ్ కుమార్ స్వామి, యాకయ్య, లింగస్వామి, తిరుపతి, కృష్ణ, బాలయ్య, నందకిషోర్, పరుశరాములు, స్వామి పాల్గొన్నారు.

మంత్రి రాజకీయ కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

- శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా కోఆర్డినేటర్ అవిశెట్టి రమేష్ యాదవ్

నవతెలంగాణ- భువనగిరిరూరల్

యాదవులపై మంత్రి జగదీశ్‌రెడ్డి కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని, లేనియెడల యాదాద్రి భువనగిరి జిల్లా శ్రీకృష్ణ యాదవ సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా కోఆర్డినేటర్ అవుశెట్టి రమేష్ యాదవ్, తెలంగాణ ఉద్యమ నేత చంద్రశేఖర్ యాదవ్ హెచ్చరించారు. సోమవారం జిల్లా కేంద్రంలో శ్రీకృష్ణ యాదవ సంఘం కమిటీ సమావేశం నిర్వహించగా వారు మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా ఆంధ్ర పాలకులు ఒకేసారి 70 కేసులు నమోదు చేసిన చరిత్ర లేదన్నారు. మంత్రి అహంకారంతో వ్యవహరిస్తూ రాజకీయ కక్షలో భాగంగా అక్రమ కేసులు పెట్టి జానయ్య యాదవ్ ని వేధిస్తున్నారని, జానయ్య యాదవ్ పై వేధింపులు మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎర్రబోయిన రమేష్ యాదవ్, ఏడు మేకల మహేష్ యాదవ్, అవిశెట్టి పాండు యాదవ్, సింగన బోయిన సత్యనారాయణ యాదవ్, మల్ల పోయిన బాల నరసింహ యాదవ్, బీణబోయిన నరేష్ యాదవ్ పాల్గొన్నారు.

సింగిల్ విండోలో 469 మంది రైతులకు రుణమాఫీ



నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు రైతుసేవా సహకార సంఘంలో పంట రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ కింద 469 మందికి మాఫీ జరిగిందని సంఘం చైర్మెన్ కంచర్ల అశోక్ రెడ్డి తెలిపారు. మోత్కూరు సింగిల్ విండో కార్యాలయంలో సోమవారం జరిగిన సంఘం 19వ కార్యవర్గ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. రుణమాఫీ కింద ప్రభుత్వం విడుదల రూ.కోటి 82 లక్షల 9152లతో రైతులకు రుణమాఫీ జరిగిందన్నారు.రుణమాఫీ చేసిన సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానించినట్టు తెలిపారు. రైతులు తీసుకున్న రుణాలకు సకాలంలో వడ్డీ చెల్లించి అప్పులను రెన్యూవల్ చేసుకోవాలని కోరారు. సంఘం సర్వసభ్య సమావేశం వచ్చే నెల 25న నిర్వహిస్తామని, అదే రోజు సంఘం కార్యాలయ ఆవరణలో ఖాళీ స్థలంలో ఏడు షట్టర్లు,500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న గోదాం నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తామని చెప్పారు. ఈసమావేశంలో డైరెక్టర్లు సామ పద్మారెడ్డి, జిట్ట లక్ష్మయ్య, తాళ్లపల్లి స్వామి, కారుపోతుల ముత్తయ్య, దేవసరి రాములు, బుశిపాక సుజాత, సంఘం సీఈవో కె.వరలక్ష్మీ పాల్గొన్నారు.

నిలిచిన సమీకృత మార్కెట్ పనులను చేపట్టాలి

నవతెలంగాణ- ఆలేరుటౌన్



ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో హటహాసంగా సమీకృత మార్కెట్ పనులు వెంటనే ప్రారంభించాలని ఐఎన్‌టీయూసీ జిల్లా నాయకులు ఎగిడి. మల్లయ్య ప్రభుత్వ అధికారులను కోరారు. సోమవారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. సమీకృత మార్కెట్ 2 ఎకరాల ప్రభుత్వ స్థలంలో 48 గదుల తో వెజ్ ,నాన్ వెజ్ మార్కెట్ కోసం ప్రజల సౌకర్యార్థం , ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలోనే నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. దాదాపు రెండు కోట్ల రూపాయల వ్యయంతో సంబంధిత అధికారులు నిర్మాణ పనులకు ప్రణాళిక రూపొందించారని చెప్పారు.2022 వ సంవత్సరం లో పనులు ప్రారంభించగా, 2023 ఏప్రిల్ మాసానికల్లా పనులు పూర్తి కావాల్సి ఉందన్నారు. రెండు నెలల క్రితం నిలిచిపోయిన పనుల గురించి నవతెలంగాణ దినపత్రికలో కథనం వచ్చిందని గుర్తు చేశారు. పిల్లర్ల నిర్మాణం కోసం కట్టిన స్టీల్ కూడా విప్పుకొని లారీల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలించారని తెలిపారు. సమీకృత మార్కెట్ ఆవరణలో కేవలం ఇసుక కంకర మిగిలి ఉన్నాయని,వెంటనే పనులు జరిగేలా అధికారులు చూడాలని కోరారు.

సమాజ వికాసంలో భాగస్వాములు కావాలి

నవతెలంగాణ- ఆలేరుటౌన్



ప్రతి ఒక్కరూ సమాజ వికాసంలో భాగస్వాములు కావాలని, హుస్నాబాద్ ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు భూపతి కనకయ్య అన్నారు. ఆలేరు పట్టణంలో సోమవారం స్పందన సహకార సంఘాన్ని తమ కమిటీ సభ్యులతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ప్రతి ఒక్కరూ డబ్బు సంపాదనే ధ్యేయంగా జీవిస్తున్నారని,కానీ సమాజ సేవ చేయడంలోనే నిజమైన ఆనందం ఉంటుందన్నారు. జీవించి మరణించడం కాదని,మరణించినా మన ఆశయాలు,మనం కన్న కలలు జీవించిఉండడం ముఖ్యమన్నారు.తోటి వారి పట్ల ప్రేమను చూపుతూ ,వారి కష్టాలలో భాగస్వాములై సమాజంలో మానవతా విలువలను పెంపొందించాలన్నారు.స్పందన సహకార సంఘం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సీ. ఎచ్.మురళీధర్, కోశాధికారి బి.తిరుపతి, సభ్యులు సంజీవ రెడ్డి,కిషన్ నాయక్, ముత్తయ్య, రాజియ్య,బాల్ రెడ్డి, బాల కిషన్,బాల్ రెడ్డి,రఘుపతి రెడ్డి,మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,స్పందన సహకార సంఘం అధ్యక్షుడు ఖుర్షీద్ పాషా, మంత్రి దేవేందర్, బొందుగుల మాజీ సర్పంచ్ రాంగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

వికలాంగులకు పింఛన్ పత్రాలు పంపిణీ

నవతెలంగాణ -భువనగిరిరూరల్

మండలంలోని బిఎన్ తిమ్మాపూర్ గ్రామంలో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు వికలాంగులకు పెంచిన 4016 పింఛన్ పత్రాలను గ్రామ లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగాలబ్దిదారులు ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపి ఆనందంతో మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఉడుత శారదా ఆంజనేయులు యాదవ్, సర్పంచ్ పిన్నెము లత రాజు, ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దొంకేన ప్రభాకర్ గౌడ్, పంచాయతీ సెక్రెటరీ కవిత, వార్డు సభ్యులు వళ్ళందస్ పరమేష్, జూపల్లి నర్సింహ, కుశంగల సత్యనారాయణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఈనెల 29న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్దనిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా నాయకులు సుంచు ఆంజనేయులు, బీబీనగరం బాబు కోరారు. సోమవారం మండలంలోని కాచారం గ్రామంలో శక్తి హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో మహా ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ గ్రామ అధ్యక్షులు ఇప్ప బిక్షపతి, సీనియర్ నాయకులు సుంచు రాములు, నాయకులు గ్యార మాతయ్య, బీబీ నగరం ఐలయ్య, అన్ రెడ్డి మల్లారెడ్డి, గ్యార నరసింహులు, నమిలే ఎల్లయ్య, గీత కార్మిక సంఘం నాయకులు నాలపట్ల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్‌పై అవగాహన

నవతెలంగాణ- బీబీనగర్

మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో సోమవారం జిల్లా కోఆర్డినేటర్ స్వప్న ఆధ్వర్యంలో ఆయుష్మాన్ ఆరోగ్యశ్రీ పథకంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా దారిద్ర్యరేఖ దిగువనున్న ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం ద్వారా కిడ్నీ ,గుండె, క్యాన్సర్, కిడ్నీలో రాళ్ళు, అపెండెక్స్, గర్భాశయం, డయాలసిస్, కాలు, చెయ్యి విరిగినచో సంబంధిత ఇటువంటి వ్యాధులతోపాటు 1657 ,రకాల వ్యాధులకు ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్య సదుపాయం పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ప్రిన్సిపాల్ కల్పన, ఆరోగ్య మిత్ర శారద, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ఫిల్టర్ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ -భువనగిరిరూరల్

మండలంలోని హన్మాపురం గ్రామంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేస్తున్న వాటర్ ఫిల్టర్ నిర్మాణం కోసం పీసీసీ డెలిగేట్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్లానింగ్ కమిటీ మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్ సోమవారం రూ.లక్షా యాభై వేలను గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మేటి వెంకటేష్ యాదవ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏనుగు దర్మారెడ్డి, కుసుమ అంజయ్య, నాగపురి బాలమ్మ, నాయిని అంజయ్య బండారి పోచయ్య, బొబ్బి నర్సిరెడ్డి, రాపాక క్రిష్ణ, నాగపురి బాలరాజు, బండారి క్రాంతి, చిలుకల సతీష్, తునికి బాలచారి, ఎర్రబోయిన సత్తయ్య, గాదిరెడ్డి రవీందర్ రెడ్డి, నాగపురి వినయ్, బండారి విజయ్, బిచ్చాల అండాలు, సింగారం నర్సమ్మ, ముడుగుల నెమలమ్మ పాల్గొన్నారు.

1 నుండి 7 వరకు నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ



నవ తెలంగాణ -భువనగిరి రూరల్

కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అధిక ధరలు, నిరుద్యోగం, ఉపాధి కుదింపులకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 1 నుండి 7వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సుందరయ్య భవన్లో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి వర్గ సభ్యురాలు కొండమడుగు నాగమణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద ఎత్తున నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు అల్లాడుతున్న పరిస్థితి ఉన్నదన్నారు. ధరలను అదుపు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. దేశంలో మత విభజన తెస్తూ ప్రజల మధ్యన ఘర్షణ సృష్టిస్తూ భారత రాజ్యాంగ విలువలను, భారత రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీయాలని చూస్తున్నారని ఈ విధానాలకు వ్యతిరేకంగా, రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ అందించాలని కోరుతూ గ్రామ గ్రామాన ప్రజలను పోరాటాల వైపు నడిపించడానికి దేశవ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ 1 నుండి7 తేదీ వరకు నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేష్ ,అన్నంపట్ల కృష్ణ, మండల కమిటీ సభ్యులు సిలువేరు ఎల్లయ్య, ఎల్లంల వెంకటేష్, పాండాల మైసయ్య, రాసాల వెంకటేష్, జిట్టా అంజిరెడ్డి, కొండాపురం యాదగిరి లు పాల్గొన్నారు.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ -ఆలేరుటౌన్

మనస్థాపంతో రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలేరు పట్టణంలో సోమవారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని మార్కండేయ కాలనీకిచెందిన ,మంగళ పెల్లి సుధాకర్ (36) డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మృతుడు అవివాహితుడు. పెండ్లి కాలేదని మదనపడుతునట్లు కుటుంబ సభ్యులు చెప్పారని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఏఎస్ఐ సుంకరి సత్యనారాయణ తెలిపారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు



నవతెలంగాణ -భువనగిరి రూరల్

భవనిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు డిమాండ్ చేశారు.. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆ సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అతి పెద్ద రంగమైన భవనిర్మాంగం పట్ల రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉన్నాయని, ఈ రంగంలో పనిచేస్తున్న కార్మికుల పట్ల సమస్యలు పరిష్కారం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన విధంగా లక్ష బైకులు ఇవ్వాలని, నాలుగు లేబర్ కోట్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గొరిగి సోములు రాష్ట్ర కమిటీ సభ్యులు కూరెల్ల నరసింహ, నాయకులు ఎస్ కే శ్రీనివాస్, శ్రీశైలం, వెంకటేశం, మారయ్య నరసింహ ,శివకుమార్, సోమ నరసింహ పాల్గొన్నారు.

మునుగోడు నియోజకవర్గం

టీడీపీ ఎమ్మెల్యే టిక్కెట్ హన్మూబాయికి కేటాయించాలని వినతి



నవతెలంగాణ-చౌటుప్పల్

మునుగోడు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టిక్కెట్ ఎమ్‌డి.హన్మూబాయికి కేటాయించాలని కోరుతూ సోమవారం హైదరాబాద్‌లో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌కు చౌటుప్పల్ మండల టీడీపీ అధ్యక్షులు ఎమ్‌డి.హన్మూబాయి, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లి దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌటుప్పల్‌లో టీడీపీ మండల అధ్యక్షునిగా హన్మూబాయి కొనసాగుతూ పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషిచేస్తున్నారని తెలిపారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ, మండలంలో 64వేల ఓట్లు ఉన్నాయన్నారు. మునుగోడు టిక్కెట్ హన్మూబాయికి ఇవ్వాలని నాయకులు, కార్యకర్తలు జ్ఞానేశ్వర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బడుగు లక్ష్మయ్య, సిలివేరు నర్సింహా, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, ఎమ్‌డి.వహీద్, పాశం రఘుపతి, తొర్పునూరి శ్రీనివాస్‌గౌడ్, గుమ్మడి అంజిరెడ్డి, నర్సిరెడ్డి, ఎమ్‌డి.ఘనీ, ముఖేశ్‌గౌడ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్



విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి 10/10 జీపీఏ సాధించిన సిలివేరు శ్వేత, ఊదరి గౌతమ్‌లకు పదివేల రూపాయల చొప్పున బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బండమీది మల్లేశం, ఆలె నాగరాజు, ప్రధానోపాధ్యాయులు కోమటిరెడ్డి మాధవరెడ్డి, స్కూల్ వైస్ చైర్మెన్ సుక్క సుదర్శన్, కటిక వెంకటేశ్, జంపాల యాదగిరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

దామరచర్ల :హాలియాలో వచ్చే నెల 2 ,3 ,4వ తేదీలలో జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా 44వ ఎస్ఎఫ్ఐ మహాసభలకు పెద్దఎత్తున విద్యార్థులు తరలొచ్చి జయప్రదం చేయాలని ఆ సంఘం మండల కార్యదర్శి వీరన్ననాయక్ కోరారు.దామరచర్లలో ఆ మహాసభల కరపత్రాలను సోమవారం ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు.విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహిస్తూ విద్యార్థుల సమస్యలపై పోరాటాలు నడుపుతున్నట్లు చెప్పారు. 250 ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొంటారు విద్యా రంగంలో ఎదురవుతున్న సమస్యలు, సవాలపై చర్చించి భవిష్యత్ లో చేపట్టబోయే పోరాటాల కార్యచరణను ఈమహాసభలలో రూపొందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వేములపల్లి మండల కార్యదర్శి పుట్ట సంపత్‌కుమార్, అంజి,శ్రీను, చంటి, శ్రీహర్షిని,అనిత, శిరీష మాధవి మల్లేశ్వరి పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

నాంపల్లి: మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని భారతీయ జనతా యువమోర్చా నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ డిమాండ్ చేశారు. సోమవారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ నాంపల్లి మండలంలోని రెండు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నుండి ప్రతి సంవత్సరం 450కి పైగా విద్యార్థులు ఇంటర్మీడియట్ పూర్తి చేసుకొని స్థానికంగా డిగ్రీ కళాశాల లేకపోవడంతో పై చదువుల నిమిత్తం హైదరాబాద్, నల్లగొండ, దేవరకొండ, మల్లేపల్లి, మాల్ ఇతర దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కోశాధికారి పానగంటి మహేష్, ఉపాధ్యక్షులు శివగౌడ్, యువమోర్చా నాయకులు పోలగోని శ్రీకాంత్‌గౌడ్, నాంపల్లి శివ, నాంపల్లి శంకర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-దేవరకొండ

దేశంలోనే బీఆర్ఎస్ తిరుగులేని శక్తిగా అవతరించిందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీఏపల్లి మండలం వద్దిపట్ల గ్రామానికి చెందిన వార్డు సభ్యులు చాంద్‌పాషతో పాటు 100 మంది ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు ఎమ్మెల్యే కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ వెలుగూరి వల్లపురెడ్డి, వైస్ఎంపీపీ అర్వపల్లినర్సింహ, తోటకూరిపరమేష్, ఎర్ర యాదగిరి,రాయబోయిన శ్రీను,శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్,కుంటిగొర్ల అంజయ్య, వెంకన్న, దున్న ముత్యాలు పాల్గొన్నారు.

టీచర్స్ ప్రైమరీ లీగ్ క్రికెట్‌పోటీల పోస్టరావిష్కరణ

కోదాడరూరల్: క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5 ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా కోదాడ, హుజూర్‌నగర్ నియోజక వర్గ స్థాయి టీచర్స్ ప్రీమియం లీగ్ క్రీకెట్ పోటీలు నిర్వహించనున్నట్లు కోదాడ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ కొత్తపల్లి సురేష్, షేఖ్ సిధిక్ తెలిపారు.సోమవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో క్రికెట్ పోటీల కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు.సెప్టెంబర్ 10న అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించే ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.పోటీలకు కమిటీ చైర్మెన్‌గా ఎంఈఓ సలీంషరీఫ్, కన్వీనర్‌గా చందా శ్రీనివాసరావు, సభ్యులుగా తీగల నరేష్, నాగేశ్వరరావు, బడుగుల సైదులు,డి.లక్ష్మీనారాయణ వ్యవహరిస్తారని తెలిపారు.కేసీఏ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దర్గయ్య, క్రికెట్ టీం కెప్టెన్లుగా ఖాజామియా, సురేష్, అంకిరెడ్డి, జబ్బార్ టీమ్ సభ్యులను ఎంపిక చేసుకున్నారన్నారు.పోటీలో ఉపాధ్యాయులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

అభివృద్ధి, సంక్షేమపథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం

నవతెలంగాణ-చింతపల్లి

ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శమని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు' కార్యక్రమం భాగంగా చింతపల్లి మండలం సాయిరెడ్డిగూడెం గ్రామంలో రూ.80లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గ్రామాలలో ఎమ్మెల్యే కు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్, బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచులఫోరం అధ్యక్షులు గుర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ కేశగోని రవీందర్ గౌడ్,ఎంపీటీసీ ఎగిరిశెట్టి అనిత శ్రీశైలం,మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ గోపిడి కిష్టారెడ్డి,బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్‌రావు, మండల ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,బీసీ సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్,దళితబంధు జిల్లా సభ్యులు మాసభాస్కర్,ఎస్సీ సెల్ అధ్యక్షులు రమావత్‌కొండల్‌నాయక్, మైనారిటీ అధ్యక్షులు చాంద్‌పాషా పాల్గొన్నారు.



బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని సూచన

నల్గొండడెస్క్ : బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా సిబ్బంది పని చేయాలని అడిషనల్ ఎస్పీ కెఆర్‌కె ప్రసాదరావు సూచించారు.ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 25 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు.

తెలంగాణ బహుజనఆత్మగౌరవానికి సర్వాయి పాపన్నగౌడ్ ప్రతీక

నవతెలంగాణ-చింతపల్లి

తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి,ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ప్రతీకగా నిలిచారని,సబ్బండ వర్గాలకు రాజకీయ,సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, తెలంగాణ కల్లుగీత కార్పోరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్‌గౌడ్ అన్నారు. చింతపల్లి మండలం కుర్మేడు ఎక్స్ రోడ్డు వద్ద శ్రీ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ప్రతిష్ఠాపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ కృషిని,పోషించిన చారిత్రక పాత్ర స్మరించుకున్నారు.కుల, మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం దక్కాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పాపన్నగౌడ్ పోరాడడం గొప్ప విషయమన్నారు.విశ్వకీర్తిని పొందిన పాపన్న గొప్పతనాన్ని స్మరించుకునేందుకు ప్రతి ఏటా వారి జయంతి,వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘాల జేఏసీ చైర్మెన్ బాలగోని బాలరాజ్‌గౌడ్,తెలంగాణ రాష్ట్ర గౌడ కల్లు గీత వృత్తిదారుల సంఘం అధ్యక్షులు ఐలి వెంకన్నగౌడ్ మాట్లాడుతూ నైజాం గుండెల్లో గుణపాలై మొగల చక్రవర్తుల మెడలు వంచి బహుజన కులాలను ఐక్యం చేసి మహా జనశక్తి చాటిన సామాన్యుడు అపారమాన్య వీర శౌర్యాన్ని చాటున అరుదైన రాజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలను ఏకం చేసి సైన్య సమూహాన్ని తయారుచేసి బహుజనులకు రాజ్యాధికారం కోసం పోరాటం చేసిన వ్యక్తి కొడితే గోల్కొండ కిలానే కొట్టాలని చాటి చెప్పిన వీర వీరుడన్నారు.ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ దాత, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి,తెలంగాణ రాష్ట్ర గౌడ కార్పోరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్‌గౌడ్,తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘాల జేఏసీ చైర్మెన్ బాలగోని బాలరాజ్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర గౌడ కల్లు గీత వృత్తిదారుల సంఘం అధ్యక్షులు అయిలి వెంకన్న గౌడ్, బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు ఉజ్జయిని విద్యాసాగర్‌రావు, స్థానిక సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్రప్రసాద్,ఎంపీటీసీ కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, అండేకార్ అశోక్, చాంద్‌పాషా, బాదేపల్లి పులిరాజుగౌడ్,గౌడ సంఘం మండల అధ్యక్షులు అనంతుల వెంకటయ్యగౌడ్, కన్వీనర్ పెద్ద జంగయ్యగౌడ్, జిల్లా కార్యదర్శి పెద్ద మల్లేష్ గౌడ్,పందుల యాదయ్య గౌడ్,గండు శ్రీనుగౌడ్,గౌని రవిగౌడ్,అనంతుల చిన్న మల్లేష్‌గౌడ్,అలువాల వెంకటయ్యగౌడ్,జెల్లా నర్సింహాగౌడ్,సిమర్ల శ్రీనుయాదవ్,గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి జగదీశ్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ- కేతెపల్లి

యాదవుల ముద్దుబిడ్డ డిసిఎంఎస్ చైర్మెన్ వట్టే జానయ్య యాదవ్ మీద మంత్రి జగదీశ్‌రెడ్డి అక్రమంగా పెట్టించిన కేసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలో మంత్రి జగదీశ్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వట్టే జానయ్యకు యాదవ, బీసీ సంఘాల మద్దతు తెలిపారు .ఈ కార్యక్రమంలో యదవ సంఘం జిల్లా నాయకులు జటంగి వెంకట్ నరసయ్య యాదవ్, కేతేపల్లి సర్పంచ్ జటంగి ముత్తమ్మ యాదవ్ జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు తిరుగుడు రవి యాదవ్, కొత్తపేట మాజీ సర్పంచ్ కంచుగట్ల మల్లేష్ యాదవ్, మండల అధ్యక్షులు వీరబోయిన గురుస్వామి యాదవ్ , యువసేన అధ్యక్షులు దూబని సైదులు యాదవ్ ,కొర్లపాడు మాజీ సర్పంచ్ బయ్య బిక్షం యాదవ్, యాదవ సంఘం మాజీ అధ్యక్షులు ధూబాని ఎర్రయ్య యాదవ్ ,మాజీ అధ్యక్షులు భయ్యా ముత్తయ్య యాదవ్ ,నాయకులు మునగ లింగమూర్తి యాదవ్ దూబని వెంకన్న యాదవ్ జటంగి మల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంల ర్యాలీ, రాస్తారోకో

నవతెలంగాణ-నల్గొండడెస్క్

13 రోజులుగా 2వ ఏఎన్ఎం లు చేస్తున్న సమ్మె ను ప్రభుత్వం వెంటనే విరమింపచ్చేసెందుకు సమస్యను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా లో జరుగుతున్న రెండోవ ఏఎన్ఎంల నిరవధిక సమ్మె 13వ రోజు డీఎంహెచ్వో కార్యాలయం నుండి డీఈవో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి అంబేడ్కర్ విగ్రహం వద్ద రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పిన రెగ్యులర్ ఏఎన్ఎం, మొదటి ఏఎన్ఎం, 2వ ఏఎన్ఎం ఒకే రకమైన పని చేసినప్పుడు వేతనాలలో తేడాలు ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. బేషరతుగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి డి. వెంకన్న,డివిజన్ కార్యదర్శి వి. లెనిన్, 2వ ఎ ఎన్ ఎం ల యూనియన్ జిల్లా కార్యదర్శి నర్సమ్మ, పద్మ, నాగమణి, వసంత, సులోచన, హరిత, గీతరాని, మాధురి. నిర్మల, వెంకటమ్మ, వనజాత, సుప్రియ, వసుమతి, సైదమ్మ, ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.

క్వీన్స్ ఫ్యాన్సీ క్లాత్ షోరూంను ప్రారంభించిన కంచర్ల రమాదేవి

నవతెలంగాణ-నల్గొండడెస్క్

నల్లగొండ పట్టణంలోని వివేకానంద నగర్ గౌతమి కాలేజ్ సమీపాన కొలను మహేష్ శ్రీవిద్య దంపతుల క్వీన్స్ ఫ్యాన్సీ క్లాతింగ్ స్టోర్ ను ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సతీమణి కంచర్ల రమాదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు సరసమైన ధరలకు కాస్మెటిక్స్, ఫ్యాన్సీ, మెటీరియల్, డ్రెస్సెస్, అన్ని రకముల వన్ గ్రామ్ గోల్డ్, ఎంపోరియం శారీస్ మ్యాచింగ్ డెకరేటివ్ ఐటమ్స్ లభిస్తాయని పట్టణ ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బొజ్జ నాగరాజు, రావుల రేణుక, కంచర్ల విజయ రెడ్డి, రూప, లీలావతి, సైదమ్మ శిరీష కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

చిరుమర్తిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

నవతెలంగాణ -నకిరేకల్

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో చిరుమర్తి లింగయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జడ్పిటిసి మార ధనలక్ష్మి నగేష్ గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని వల్లభాపురం గ్రామంలో వార్డు స్థాయి భూతు కమిటీలను నియమించారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు కోఆర్డినేటర్ దైడా పరమేష్, సీనియర్ నాయకులు యానాల లింగారెడ్డి, గ్రామశాఖ అధ్యకుడు బీమానబోయిన ప్రసాద్, నాయకులు మాధ లక్ష్మీనారాయణ, నిమ్మల సైదులు, బీమనబోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

తెలంగాణ చేనేత కార్మిక సంఘం రెండవ రాష్ట్ర మహాసభలు సెప్టెంబర్ 4 ,5 తేదీల్లో పోరాటాల పురిటి గడ్డ నల్గొండలోని పద్మశాలి భవన్ లో జరగనున్నాయని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంజి మురళీధర్, జిల్లా అధ్యక్షులు కందగట్ల గణేష్ కోరారు. సోమవారం చిట్యాలలో కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి నేటి తెలంగాణ రాష్ట్రం లో చేనేత వస్త్ర పరిశ్రమ, చేనేత కార్మికుల సమస్యలపై గల్లి నుంచి ఢిల్లీ దాకా పోరాటం నిర్వహించినామన్నారు. బీజేపీ ప్రభుత్వం చేనేత పరిశ్రమను చావు దెబ్బ తీసేందుకు సత్యం కమిటీ సిఫారసులను తీసుకొని వచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న చేనేత వ్యతిరేక విధానాలు అయినటువంటి జీఎస్టీ కి వ్యతిరేకంగా చేనేత కార్మికులు అందరూ పోరాడాలని అన్నారు. ఈ మహాసభలకు తెలంగాణ వ్యాప్తంగా 500 మంది చేనేత కార్మిక సంఘం ప్రతినిధులు హాజరై చేనేత వృత్తి రక్షణ వృత్తిదారుల సంక్షేమంపై మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యక్రమం రూపొందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కందగట్ల గణేష్, చేనేత నాయకులు బడుగు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నల్గొండడెస్క్ :మెడికల్ కాలేజీలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్ కార్మికుల నాలుగు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కర్ణన్‌కు మెమోరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు జామీర్,అండాలు, చెంద్రమ్మ,స్వర్ణ, జానయ్య, విజయ, రేణుక, కవిత ,చంద్రమ్మ,లింగయ్య, కోటేశ్వరి ,సీత, లక్ష్మి, శిల్ప,స్వర్ణలత,కనకమహాలక్ష్మి,కరుణ శ్రీ, కోటేశ్వరి, శిల్ప ,కృష్ణవేణి కరుణ, ఇద్దమ్మ, మంగమ్మ, అన్నపూర్ణ,తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండ

నల్గొండ కలెక్టరేట్ : హాలియాలో జరిగే ఎస్ఎఫ్ఐ 44 వ నల్గొండ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ ంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 2, 3, 4 తేదీలలో హాలియలో నిర్వహించే ఎస్ఎఫ్ఐ 44 మహాసభల పోస్టర్లను స్థానిక దొడ్డి కొమురయ్య భవనంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలపై విద్యా రంగంలో ఎదురవుతున్న సమస్యలు, సవాలపై చర్చించి భవిష్యత్ లో ఈ ప్రభుత్వాలపై ఉద్యమాల కార్యచరణను ఈ మహాసభలలో రూపొందించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ , ఖమ్మంపాటి శంకర్ లక్ష్మణ్ , సైదా నాయక్, కోరే రమేష్, రవిందర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల గుండెల్లో నిలిచిన వ్యక్తిమాదగోని నర్సన్న

చండూరు : బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ తాను బతికినంత కాలం పేద ప్రజల గుండెల్లో నిలిచిన వ్యక్తి కామ్రేడ్ మాధగోని నరసింహ అని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. సోమవారం చండూరు మండలం బంగారుగడ్డ గ్రామంలో నిర్వహించిన మాధగోని నరసింహ 24వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, జిల్లా సమితి సభ్యులు నలపరాజు రామలింగయ్య, మాజీ జెడ్పిటిసి మాధాగోని, విజయలక్ష్మి, మండల పార్టీ కార్యవర్గ సభ్యులు పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు, తిప్పర్తిరాములు , ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బరిగల వెంకటేష్, దోటి వెంకన్న,బండమీది వెంకన్న, జెల్లా శ్రీను,గంటా రమేష్, సి హెచ్ ఊషయ్య, శాఖ కార్యదర్శి పల్లె నరసింహ, పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం

నవతెలంగాణ - రాజాపేట

రాజపేట మండలంలోని బొందుగుల గ్రామంలో కొత్తోజు నరేష్ వాళ్ళ నాన్న కొత్తోజు మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. నరేష్ తోటి మిత్రులు 2009-2010 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యం నగేష్ , ఉప సర్పంచ్ బ్రహ్మం, బాల్ల మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్యానికి బానిసై యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-మోత్కూరు

మద్యానికి బానిసైన ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ సంఘటన మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలో సోమవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... దత్తప్పగూడెం గ్రామానికి చెందిన కొత్తపల్లి నర్సయ్య, సావిత్రి దంపతులకు ఒక కుమారుడు, ఇద్దరు కూతుళ్ళు. కుమారుడు కొత్తపల్లి ప్రశాంత్ (27) గత కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. హైదరాబాద్ లో కొంతకాలం హెయిర్ సెలూన్లో పని చేసిన ప్రశాంత్ ఇటీవల స్వగ్రామం వచ్చాడు. నర్సయ్య ఇద్దరు కూతుళ్ల వివాహం చేయగా, మద్యానికి బానిసైన ప్రశాంత్ ఎప్పుడూ మద్యం సేవిస్తూ అదేమైకంలో ఉండేవాడు. సోమవారం ఉదయం మద్యం మైకంలో తండ్రితో గొడవ పడినట్లు తెలిసింది. తల్లిదండ్రులిద్దరూ పనికి వెళ్లగా ఇంట్లో ఎవరూ లేకపోవడంతో మద్యం మైకంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మోత్కూరు పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి శవాన్ని పోస్టుమార్టం కోసం రామన్నపేట ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

ఆత్మీయ సమ్మేళనానికి తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ- ఆలేరుటౌన్

అసెంబ్లీ ఎన్నికల సందర్భాన్ని పురస్కరించుకొని, నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా గొంగిడి సునీతను ప్రకటించిన నేపథ్యంలో ఆలేరు పట్టణం నుండి సోమవారం కార్యకర్తలు బైక్ ర్యాలీగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి పాదాల వరకు తరలి వెళ్లారు. వద్ద ఏర్పాటుచేసిన సమావేశానికి హజరయ్యారు. నార్మల్ మదర్ డెయిరీ చైర్మెన్ లింగాల శ్రీకర్ రెడ్డి, ఆలేర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, వైస్ చైర్మెన్ పోరెడ్డి శ్రీనివాసు, పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య , మోటకొండూరు జెడ్పీటీసీ పల్లా వెంకటరెడ్డి, ఇల్లెందుల మల్లేశం సమావేశాన్ని ఉదేశించి ప్రసంగించారు. ర్యాలీగా తరలి వెళ్లిన వారిలో జిల్లా ఆర్టిఏ సభ్యులు పంతం కృష్ణ, గ్రంథాలయాల డైరెక్టర్ బాలస్వామి, ఆలేరు పురపాలక సంఘం , వైస్ చైర్మన్. మొరిగాడి మాధవి, వెంకటేష్, బీఆర్ఎస్ ఆలేరు పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశ, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు పాషికాంటి శ్రీనివాస్, కుండే సంపత్, పి. వెంకటేష్, కౌన్సిలర్లు బేతి. రాములు, నాగలక్ష్మి సంతోష్, మొర్తాల సునీత రమణారెడ్డి, ఆర్. నరసింహులు, కే.శ్రీకాంత్,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, కూల.వెంకటేష్, బెదరకోట దుర్గేష్, శివమల్లు, బీజాని సంతోష్ ఉన్నారు.

యాదగిరిగుట్టరూరల్ : మండలంలోని మాసాయిపేట గ్రామం నుండి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, జిల్లా నాయకులు సురేష్ రెడ్డి, మాసాయిపేట గ్రామ శాఖ అధ్యక్షులు గుణగంటి బాబురావు, ఉపసర్పంచ్ వాకిటి అమృత కృష్ణ, బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బండ బాల సిద్దులు ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పట్టణంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనేందుకు బైక్ ర్యాలీగా వచ్చారు. ఈ కార్యక్రమంలో బర్ల శివయ్య, బాలరాజు, ఎం మధు, ఎండి అన్వర్, ఎండి రషీద్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట మండలం గౌరాయిపల్లి గ్రామంలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గౌరాయిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఆతుకూరి ఐలయ్య ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పట్టణంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనేందుకు భారీ బైక్ ర్యాలీగా వచ్చారు. ఈ కార్యక్రమంలో పండరీకం వెంకటేష్, నరసింహులు, సాయి, హరినాథ్ రెడ్డి, మహదేవులు, బి ఆర్ ఎస్ కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

నవతెలంగాణ -వలిగొండరూరల్

మండలవ్యాప్తంగా ధ్వంసమైన రోడ్లకు ప్రభుత్వం మరమ్మతులు చేపట్టాలని బీజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు మండలంలోని వెల్వర్తి నుండి ఆరూర్ వరకు, అక్కంపల్లి నుండి మాందాపురం వరకు భువనగిరి ప్రధాన రహదారి, వలిగొండ నుండి సుంకిశాల మీదుగా పులిగిల్ల వరకు, మూసి వంతెనపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడి ఇనుప సువ్వలు తేలాయని వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగెల్లి సుధాకర్,బచ్చు శ్రీనివాస్, దోగిపర్తి సంతోష్,పోలు నాగయ్య, శివకుమార్,అమర్, అపిశెట్టి నరేందర్, పాతకోట నరేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రమబద్ధీకరణ చేయాలి

నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి మున్సిపల్ అవుట్ సోర్సింగ్ వర్కర్లను క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులు సోమవారం మున్సిపల్ కమిషనర్కు వినతి పత్రం అందజేశారు. ఉద్యోగ భద్రతా కల్పించాలని, డబుల్ బెడ్ రూమ్లు ఇప్పించాలని కోరారు.

చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే

నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి పెద్ద చెరువులో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సోమవారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప పిల్లలను చెరువులో వదిలారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి రాజా రామ్. జాడల అమరేందర్. ఎనబోయిన ఆంజనేయులు, ఎంపీపీ నిర్మల, ఎల్ల రాజేందర్ రెడ్డి, చింతల కిష్టయ్య, సత్తి.రవి నాయక్, నరేష్, సలీమ్ పాల్గొన్నారు.

సిద్దేశ్వర స్వామిని దర్శించుకున్న శంకరయ్య

నవతెలంగాణ -ఆలేరుటౌన్

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కొడువటూరు, సిద్దేశ్వర స్వామికి ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య దంపతులు సోమవారం అభిషేకం, గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలతో మరోసారి తెలంగాణ ప్రజలు కేసీఆర్ను దీవించనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి దంపతులు పేరు మీద అర్చన నిర్వహించామని చెప్పారు.

మరింత ఆసరా!

- **వికలాంగులకు రూ.వెయ్యి పెంపు అమలు**
- **జిల్లాలో 31609 మందికి ప్రయోజనం**

నవతెలంగాణ-నల్గొండ



వికలాంగుల పెన్షన్ అదనంగా పెంచిన రూపాయలు వెయ్యి అమల్లోకి వచ్చింది. ఇప్పటివరకు వారు ప్రతినెల రూపాయలు రూ.3016 తీసుకోగా ప్రస్తుతం రూ.4016లు అందుకున్నారు. జిల్లావ్యాప్తంగా 31609 మంది వికలాంగులకు ప్రయోజనం చేకూరింది. జిల్లావ్యాప్తంగా వివిధ విభాగాలు 211665 మంది పింఛన్దారులు ఉండగా ఇందులో 31609 మంది వికలాంగులు ఉన్నారు. వీరికి ప్రతినెల ఒక్కొక్కరికి రూ.3016 చొప్పున రూ.9.53 కోట్లు చెల్లిస్తున్న ప్రభుత్వం మరో రూ.1000 పెంచడంతో రూ.3.19 కోట్లు అదనంగా కేటాయించింది. దీంతో ప్రతినెలా అన్ని రకాల పింఛన్లకు కలిపి దాదాపు రూ.56.60 కోట్లు వెచ్చించాల్సి ఉంటుంది.

పెరగనున్న దరఖాస్తులు..?

వికలాంగులకు ప్రతినెల రూ.3016 లు పింఛన్తో పాటు బస్సు, రైలు ప్రయాణాల సౌకర్యం ఉంది. ప్రభుత్వం నుంచి వివిధ రకాల రాయితీ రుణాలు వస్తుండడంతో చాలామంది సదరం ధ్రువపత్రం కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. నిబంధనల ప్రకారం 40 శాతం పై ఉంటేనే పింఛన్ తో పాటు అన్ని రకాల రాయితీలు వస్తాయి. అయితే చాలామంది అనర్హులు సైతం తమకు ధ్రువపత్రం కావాలని సదరం శిబిరాలకు వస్తున్నారు. వారితో అన్ని రకాల విభాగాలలో కలిపి అర్హులను పరిశీలిస్తే సగటున మొత్తం ఆసుపత్రికి వచ్చిన పాలలో 50 శాతం మంది మాత్రమే అర్హులు ఉంటున్నారని వైద్యులు చెబుతున్నారు. మిగతా వారంతా ప్రభుత్వ రాయితీ రుణాలు, బస్సు, రైలు పాసుల కోసం వస్తున్నట్లు వైద్యాధికారులు గుర్తిస్తున్నారు. ప్రస్తుతం పింఛను 4016 వస్తుందని తెలియడంతో మరిన్ని దరఖాస్తులు పెరిగే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. గతంలో అనర్హులకు సదరం ధ్రువపత్రాలు ఇచ్చిన దాఖలాలు ఉన్నాయి. అధికారులు పూర్తిస్థాయిలో అనర్హులను తొలగించి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులకు దక్కేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఇతర పింఛన్ల పెంపు యోచనలో...

ఆసరా పింఛన్ల మొత్తాన్ని వెయ్యి రూపాయల మేర పెంచేందుకు పంచాయతీరాజ్ శాఖ నివేదిక సిద్ధం చేసింది. ఆసరా పథకంలో దివ్యాంగుల పింఛన్ పెంచగా ఈ క్రమంలో తమకూ పెంచాలని ఇతర పింఛన్దారులు కోరుతున్నారు. ప్రస్తుతం వివిధ విభాగాల లబ్ధిదారులకు ప్రభుత్వం ప్రతినెలా రూ.2016 రూపాయల పింఛన్ ఇస్తోంది. వీరందరికీ వెయ్యి రూపాయలు పెంచి రూ.3016 ఇచ్చేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసి ఆర్థిక శాఖకు పంపిన విషయం విధితమే. దీనిపై త్వరలోనే ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. ఇతర లబ్ధిదారులకు త్వరలో పింఛన్ మొత్తాన్ని పెంచుతామని ఇటీవల సూర్యాపేట సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంతో ఆయా వర్గాలలో సంతోషం వ్యక్తం అవుతుంది.

నల్లగొండ జిల్లాలో పింఛన్లు...

నల్లగొండ జిల్లాలో మొత్తం 211665 పింఛన్లు ఉండగా వారికోసం ప్రతినెల రాష్ట్ర ప్రభుత్వం రూ.56. 60 కోట్ల రూపాయలను వెచ్చిస్తోంది. మొత్తం పింఛన్లలో విభాగాల వారిగా చూస్తే వృద్ధాప్య పింఛన్లు 75,942 ఉండగా వికలాంగుల పింఛన్లు 31 069, వితంతువు పెన్షన్లు 81797, చేనేత పెన్షన్లు 3120, గీత పింఛన్లు 8093, ఒంటరి మహిళలకు పింఛన్లు 77 33, హార్ట్ పింఛన్లు 2076, బోదకాల పింఛన్లు 1086, డయాలసిస్ పెన్షన్లు 209 ఉన్నాయి.

రాష్ట్రంలో బీఆర్ఎస్,బీజేపీ తోడుదొంగలు


- **కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో 50వేల మెజార్టీతో విజయం సాధిస్తాం**
- **70 సీట్లతో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి..**
- **నల్లగొండ ఎంపీ ఉత్తమ్కుమార్రెడ్డి**



నవతెలంగాణ-కోదాడరూరల్

రాష్ట్రంలో బీఆర్ఎస్,బీజేపీలు తోడుదొంగల్లా వ్యవహరిస్తున్నాయని ఎంపీ ఉత్తమ్కుమార్రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలో ఎన్ఎస్యూఐ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించిన అనంతరం పట్టణంలోని గునుగుంట్ల అప్పయ్య ఫంక్షన్హాల్లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు 50వేల ఓట్లకు ఒక్క ఓటు తగ్గిన రాజకీయాల నుండి తప్పుకుంటానన్నారు.కోదాడ నియోజకవర్గంలో అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు ల్యాండ్,సాండ్, మైన్స్,వైన్స్ అక్రమ వ్యాపారాలు చేస్తూ కోట్లు గడిచారని ఆరోపించారు.తమకు పిల్లలు లేరని రెండు నియోజకవర్గాల ప్రజలు తమకు పిల్లలతో సమానమని వెల్లడించారు.కోదాడ నుండి పద్మావతి,హుజూర్నగర్ నుండి తాను కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్నామన్నారు.70 సీట్లతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం సాధించి అధికారంలోకి వస్తుందన్నారు. ఎన్నికల హామీలు విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి కాలం చెల్లిందన్నారు ఓటమి భయంతో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులపై దుష్ప్రచారాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు .ఎన్ ఎస్.యూఐ రాష్ట్ర అధ్యక్షులు బలుమూరి వెంకట్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డిలు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పతనానికి దగ్గరకు వచ్చిందని ఎద్దేవా చేశారు.దేశంలో మోడీ జీఎస్టీ టాక్స్ విధిస్తే కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ బీయంవై టాక్స్(బొల్లంమల్లయ్య యాదవ్ టాక్స్) విధించారని ఘాటుగా విమర్శించారు.కోదాడ నియోజకవర్గంలో ప్రతి వ్యాపారంలోనూ, ప్రతి పథకంలోనూ అవినీతి రాజ్యమేలుతుందన్నారు.గంజాయి రవాణా చేస్తూ బీఆర్ఎస్ నాయకులు యువతను పెడదోవ పట్టించారని విమర్శించారు.కాంగ్రెస్ రాబోయే ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకి వస్తుందన్నారు.అంతకుముందు కాగా కోదాడ పట్టణంలో ఎన్ఎస్యూఐ ఆధ్వర్యంలో వందలాదిమంది యూత్ కాంగ్రెస్ కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు.జై కాంగ్రెస్ జై ఉత్తమ్ అంటూ నినాదాలతో కోదాడ మారుమోగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్పద్మావతి,నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి,తూమాటి వరప్రసాద్రెడ్డి, డేగ శ్రీధర్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి ఎజాజ్, యిర్ల సీతారామిరెడ్డి,ఎంపీటీసీ హిమబిందు సుమన్రెడ్డి, వంగవీటిరామారావు, రజనీకాంత్,గంధం యాదగిరి, పార సీతయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వభూమిని దళితులకు ఇవ్వాలి



నవతెలంగాణ-మునగాల

మండలంలోని తాడువాయి గ్రామంలోని సర్వేనెంబర్ 159లో గల ప్రభుత్వ భూమి దళితులకు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, కోట గోపి డిమాండ్ చేశారు. సోమవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో దళితులకు ప్రభుత్వ భూమి ఇవ్వాలని కోరుతూ తహసీల్దార్కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాడువాయి గ్రామంలో ప్రభుత్వ భూమిలో దళితులు సాగు చేసుకుంటుంటే కొంతమంది భూ యజమానులు జీర్ణించుకోవడం లేదన్నారు.ఏడేండ్ల నుండి భూమిని సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న దళితులను భూమి నుండి వెళ్లగొట్టడం కోసం కుట్రలు చేస్తున్నారని అన్నారు. నిరుపేదలైన దళితులకు ప్రభుత్వ భూమిని ఇచ్చేవరకు పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.దళితులపై తప్పుడు విధానాలతో పోలీస్ స్టేషన్లలో దరఖాస్తులు ఇచ్చి ఇబ్బందులు పెట్టడం సరికాదని సూచించారు.ప్రభుత్వ అధికారులు సమగ్ర విచారణ జరిపి పేదలకు భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మిట్టగనుపుల ముత్యాలు, నాయకులు మాతంగి పుల్లయ్య, జిల్లేపల్లి ముత్యయ్య, కోట పాపయ్య, జిల్లేపల్లి అచ్చులయ్య, మనోజ్,జంగంపల్లి సాయికుమార్,గంట నాగరాజు, జిల్లేపల్లి సతీష్,మచ్చ అంజి,మాతంగిరాంబాబు, కోటా సతీష్ జిల్లేపల్లి లక్ష్మమ్మ,మాతంగి వెంకటయ్య, రవి, మాతంగి మంగమ్మ, మాతంగి లలిత తదితరులు పాల్గొన్నారు.